# నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 29-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:267 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## నలుగురు అధికారులకు ఐపీఎస్ హోదా

తెలంగాణ పోలీసు శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రానికి చెందిన నలుగురు నాన్-కేడర్ సీనియర్ పోలీసు అధికారులకు కన్ఫర్డ్ ఐపీఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చందన్ కుమార్ అధికారికంగా ఆదేశాలు విడుదల చేశారు.

## చమురు ఎగుమతులపై
# ట్రంప్ ఆంక్షలు

- అంతర్జాతీయంగా ఉన్న ఆస్తులను విక్రయించే పనిలో నిమగ్నమైన లుక్‌ఆయిల్
- 11 దేశాల్లో చమురు, గ్యాస్ ప్రాజెక్టుల్లో లుక్‌ఆయిల్‌కు వాటాలు
- ట్రంప్ ఆంక్షల కారణంగా రష్యా వెలుపల కష్టంగా మారిన వ్యాపారం
- ఆస్తులు అమ్మేస్తున్న రష్యా కీలక సంస్థ



**అక్టోబర్28,(నిజం చెప్తాం)**
ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు పుతిన్ సర్కారుపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. అలాగే రష్యా చమురు, చమురు సంస్థలపై ఆంక్షలు విధిస్తున్నారు. ట్రంప్ ఆంక్షల నేపథ్యంలో రష్యా చమురు సంస్థ లుక్‌ఆయిల్ అంతర్జాతీయంగా ఉన్న తమ ఆస్తులు విక్రయించే పనిలో నిమగ్నమైంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కొనుగోలుదారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించింది.నవంబర్ 21 లోగా ఈ ప్రక్రియ ముగించాలని భావిస్తున్నప్పటికీ, అలా జరగని పక్షంలో అదనపు సమయం కోరే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.రష్యాకు చెందిన లుక్‌ఆయిల్ సంస్థకు పదకొండు దేశాల్లో చమురు, గ్యాస్ ప్రాజెక్టులలో వాటాలు ఉన్నాయి.



## హాలీవుడ్‌ను
# హైదరాబాద్‌కు తీసుకువస్తాం

- ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమన్న ముఖ్యమంత్రి
- ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేనని వ్యాఖ్య
- హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీ, హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిగేలా బాధ్యత తీసుకుంటానన్న సీఎం
- సినిమా టికెట్లు పెంపు.. 20 శాతం కార్మికులకు ఇవ్వాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్28,(నిజం చెప్తాం)**
ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరాన్ని వేదికగా నిలపడమే తన సంకల్పమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, ఐటీ, ఫార్మా రంగాల మాదిరిగానే సినీ పరిశ్రమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. సినీ పరిశ్రమ తనకు అండగా నిలిస్తే హాలీవుడ్‌ను సైతం హైదరాబాద్‌కు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.హాలీవుడ్ చిత్రాల చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు హైదరాబాద్‌లో జరిగేలా చూస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికుల కష్టాలు తనకు తెలియవనే భావన ఎవరికీ వద్దని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా సినిమా అవార్డులు ఇవ్వలేదని, అందుకే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గద్దర్ పేరు మీద అవార్డులను ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు.ఫ్యూచర్ సిటీలో సినిమా పరిశ్రమకు ప్రాధాన్యత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలను నిర్మించి, ఉచితంగా విద్యను అందిస్తామని ప్రకటించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.



## హైవేలపై టోల్
# వసూళ్ల జోరు

- ఈ ఏడాది 9 నెలల్లో 16 శాతం పెరిగిన టోల్ ఆదాయం
- రూ.49,193 కోట్లకు చేరిన జాతీయ రహదారుల వసూళ్లు
- వాహనాల రాకపోకలు పెరగడం, టోల్ రేట్ల పెంపే కారణం

**న్యూఢీల్లీ,అక్టోబర్28,(నిజం చెప్తాం)**
దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ వసూళ్లు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. 2025 క్యాలెండర్ ఇయర్‌లో మొదటి తొమ్మిది నెలల్లో (జనవరి-సెప్టెంబర్) టోల్ ఆదాయం ఏకంగా 16 శాతం వృద్ధితో రూ.49,193 కోట్లకు చేరింది. వాహనాల రాకపోకలు గణనీయంగా పెరగడం, నిర్ణీత కాల వ్యవధిలో టోల్ రుసుములను సవరించడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణాలని 'ఐసీఆర్ఏ అనలిటిక్స్' మంగళవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.



## భారీగా తగ్గిన
# బంగారం ధరలు

- హైదరాబాద్‌లో రూ. 1.22 లక్షలకు దిగొచ్చిన పసిడి
- అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ ప్రభావం


**హైదరాబాద్,అక్టోబర్28,(నిజం చెప్తాం)**
బంగారం ధరలు ఈ మధ్యకాలంలో తగ్గుముఖం పడుతున్నాయి. దీపావళి సమయంలో రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర, ప్రస్తుతం దిద్దుబాటుకు గురవుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాల వల్ల పసిడితో పాటు వెండి ధరలు కూడా తగ్గుతున్నాయి.

## తీరాన్ని తాకిన
# 'మొంథా' తుఫాను

- కుండపోత వర్షాలతో కోస్తాంధ్ర అతలాకుతలం


**కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలకు హెచ్చరిక**

**అమరావతి,అక్టోబర్28,(నిజం చెప్తాం)**
బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపాను కోస్తాంధ్రపై తన ప్రతాపాన్ని చూపించడం ప్రారంభించింది. మంగళవారం సాయంత్రం కాకినాడ-మచిలీపట్నం మధ్య తీరాన్ని తాకిన ఈ తుపాను, తీర ప్రాంత ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గత 6 గంటలుగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో పయనిస్తున్న ఈ తుపాను, ప్రస్తుతం మచిలీపట్నానికి 120 కి.మీ, కాకినాడకు 110 కి.మీ, విశాఖపట్నానికి 220 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.



# ఢిల్లీలో కురవనున్న కృత్రిమ వర్షం

- ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యం
- కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కసరత్తు



**న్యూఢీల్లీ,అక్టోబర్28 ,(నిజం చెప్తాం)**
దేశ రాజధాని ఢిల్లీలో కృత్రిమ వర్షం కురిపించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఢిల్లీలో తీవ్రస్థాయిలో వాయు కాలుష్యం నమోదవుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టారు. మంగళవారం ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 306గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. ఇది తీవ్రమైన కాలుష్యంగా పరిగణించబడుతోంది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు స్థానికంగా కృత్రిమ వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.



## గాజాకు సైన్యాన్ని తరలించనున్న
# పాకిస్థాన్

- గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ సైన్యం
- ఇజ్రాయెల్-హమాస్ ఒప్పందంలో భాగంగా దళాల మోహరింపు

**అక్టోబర్28,(నిజం చెప్తాం)**
పశ్చిమాసియా రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంలో భాగంగా గాజాలో శాంతి పరిరక్షణకు పాకిస్థాన్ తమ సైన్యాన్ని మోహరించడానికి సిద్ధమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వంతో ఈ శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దళాల్లో పాక్ సైనికులు కూడా పాలుపంచుకోనున్నారు.

# ఆరెస్సెస్ కార్యకలాపాలపై ఆంక్షలు

- ఆరెస్సెస్ కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించిన హైకోర్టు
- తదుపరి విచారణ 17వ తేదీకి వాయిదా



**అక్టోబర్28, (నిజం చెప్తాం)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాల వ్యవహారంలో కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో ఆరెస్సెస్ తదితర సంస్థల కార్యకలాపాలకు ముందస్తు అనుమతిని తప్పనిసరి చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు మంగళవారం మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ నవంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.ఆరెస్సెస్ ఏర్పడి వందేళ్లయిన నేపథ్యంలో భారీస్థాయిలో కవాతులు నిర్వహించేందుకు రాష్ట్ర బీజేపీ నాయకులు సిద్ధమయ్యారు. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

## బస్తీల్లోని ప్రజల బాధలు
# వర్ణనాతీతం

- జూబ్లీహిల్స్‌లో మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కూడా కనిపిస్తాయన్న ఈటల
- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దీపక్ రెడ్డి తరఫున ఈటల రాజేందర్ ప్రచారం

**హైదరాబాద్,అక్టోబర్28,(నిజం చెప్తాం)**
జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతమే అయినప్పటికీ, ఇదే నియోజకవర్గంలోని బస్తీల్లో ప్రజల బాధలు వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేరుకే ఇది జూబ్లీహిల్స్ అని, కానీ ఇక్కడ కూడా మురికి కాలువలు, దుర్వాసన, గతుకుల రోడ్లు కనిపిస్తాయని అన్నారు.ఏ పేదవాడిని కదిలించినా తమను పట్టించుకునే వారే లేరని బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ల విషయంలో నిన్న బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదే గతి పడుతుందని అన్నారు. 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎలా ఉందో.. ఇప్పుడు కూడా అలాగే ఉందని ఎద్దేవా చేశారు.మంత్రుల మధ్య ఏమాత్రం సమన్వయం లేదని



ఈటల రాజేందర్ అన్నారు. మంత్రులకు డబ్బులు సంపాదించుకోవడానికి, దోచుకోవడానికే సమయం సరిపోతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా బీజేపీ మాత్రమే కొట్లాడుతోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెడితేనే చలనం వస్తుందని అన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాలు





సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్28,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం అక్టోబర్ 21,పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా సంస్థాన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్సై జగన్,పోలీస్ స్టేషన్ సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.అలాగే రక్తదాన కార్యక్రమం చేశారు.ఈ నేపథ్యంలో ఎస్ఐ, జగన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎవరైతేవిధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారో ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పించి వారికి అన్ని విధాలుగా పోలీస్ వ్యవస్థ తోడుగా ఉంటాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,విద్యార్థులు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**-బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఒగ్గు మల్లేష్**



యాదగిరిగుట్ట,అక్టోబర్28(నిజంచెపుతాం) విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు స్కాలర్షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29 నిర్వహించనున్న చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్ట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న నేటికీ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం విద్యార్థులకు 9వేల కోట్లు బకాయిలు ఉ ఒడగా ఇప్పటికీ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించి ఆ శాఖకు రావాల్సిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఇవ్వాల్సిన బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు కూడా విడుదల చేయాలన్నారు ఈ కార్యక్రమంలో షారాజీ రాజేష్,అతుకూరి ఐలేష్,ఎడపెల్లి కరుణాకర్, వినీత్,గుజ్జ కరుణాకర్, మాసాపేట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళల సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలు చేయాలి

**- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**



చౌటుప్పల్,అక్టోబర్ 28(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)ఆఫీస్ బేరర్ సమావేశం విద్యానగర్ లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ.. మహిళలు ఎదుర్కొంటున్న బహుముఖ సమస్యలపై అధ్యయనం చేసి,ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అన్నారు.పాలకవర్గాలు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఊదర కొడుతున్నారన్నారు.ఆచరణలో మాత్రం ఏమీ లేవన్నారు.పసి పిల్లలను సైతం వదలకుండా హత్యాచారాలు చేస్తున్నటువంటి రాక్షస ప్రవృత్తిపై చర్యలు తీసుకోకుండా ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఐద్వా ఆధ్వర్యంలో సమాజాన్ని చైతన్యవంతం చేయాలని ఆడపిల్లలకు అండగా ఉండే రంగంగా కృషి చేయాలని మహిళ లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,జిల్లా సహాయ కార్యదర్శి మల్లేపల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీల నిర్వహణ



ఆలేరు, అక్టోబర్ 28 (నిజం చెపుతాం) పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. యాలాద్రి నాయకత్వంలో మరియు ఎస్.ఐ వినయ్ ల సమన్వయంతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ,ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల మరియు వి.ఆర్. జూనియర్ కళాశాలలో "మాదకద్రవ్యాల ముప్పు మరియు నివారణలో పోలీసుల పాత్ర %–% విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలి" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థులు విస్తృతంగా పాల్గొని తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు.మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు వాటి వల్ల యువతపై పడే మానసిక మరియు శారీరక నష్టాలు,వాటి నివారణలో పోలీసుల పాత్ర వంటి అంశాలను స్పష్టంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ యాలాద్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వ్యక్తి జీవితాన్ని నాశనం చేయడమే కాకుండా కుటుంబం మరియు సమాజానికి కూడా నష్టం కలిగిస్తాయి.యువత ఈ ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు,విద్య మరియు సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలి" అని సూచించారు.అలాగే పోలీసులు నిరంతరం మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలను అరికట్టడానికి కృషి చేస్తున్నారని చెప్పారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,కాలేజీ అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





**- ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపి పి.మధుసూదన్ రెడ్డి**

(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ పోలీస్ శాఖ జి.మన్మధ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ రక్త దాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి హాజరై రక్తదానం చేశారు.వారితోపాటు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వారు సిఐ జి.మన్మధ కుమార్,ఎస్ఐలు కే.యాదగిరి, సిహెచ్.రమేష్,అజయ్ భార్గవ్,ఉపేందర్ రెడ్డి,కృష్ణ మాల్,నర్సిరెడ్డి,ఏఎస్ఐ లు జానయ్య,కరుణాకర్,హెడ్ కానిస్టేబుల్ లు,కానిస్టేబుల్ లు తదితరులు మరియు చౌటుప్పల్ ప్రజలు,యువకులు,విద్యార్థులు దాదాపుగా రెండు,మూడు వందల మంది రక్తదానం చేశారు.ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొని,బాధ్యతగా భావించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి చౌటుప్పల్ పోలీస్ శాఖ వారి తరపున జి.మన్మధ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రక్తదానం చేయండి- ప్రాణదాతలుగా నిలువండి

**- ఏసీపీ మధుసూదన్ రెడ్డి**





(నిజం చెపుతాం):రక్తదానం చేయండి- ప్రాణదాతలుగా నిలువండి అని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల సందర్భంగా మంగళవారం లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని చౌటుప్పల లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏసిపి మధుసూదనా రెడ్డి రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురవుతూ రక్తం కొనుక్కోలేనటువంటి నిరుపేద ప్రజలకు మనం ఇచ్చే రక్తం వల్ల ఒకరి ప్రాణాన్ని నిలబెట్టడమే కాకుండా,వారిపైన ఆధారపడిన కుటుంబాలు నిలుస్తాయని అన్నారు. అంతేకాకుండా ప్రజల రక్షణకై విధినిర్వహణలో భాగంగా ప్రాణాలర్పించిన పోలీసులకు రక్తదాన శిబిరం వల్ల నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథ్ ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా,సీఐ మన్మధ కుమార్, జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి,కోశాధికారి సిలువేరు మంగయ్య గోశిక కరుణాకర్,మోగుదాల రమేష్ గౌడ్,ఉప్పు ఆంజనేయులు,కాసుల వెంకటేశం,వేముల నరసింహ,దాచేపల్లి శ్రీనివాస్,కామిశెట్టి చంద్రశేఖర్,పోలోజు రాజు, సూరోజు సత్యనారాయణ చారి,చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి,చౌటుప్పల్ ఎస్సైలు మరియు ఏఎస్ఐలు,పోలీస్ శాఖ సిబ్బంది,రక్తదాన దాతలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పై చర్యలు తీసుకోండి..

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య**

**-యాదగిరిగుట్ట పట్టణ సీఐ కి ఫిర్యాదు**



యాదగిరిగుట్ట,అక్టోబర్28(నిజంచెపుతాం)అధికార దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పట్టణ సీఐ భాస్కర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. బీర్ల ఐలయ్య పై వస్తున్న అక్రమ ఆస్తుల ఆరోపణలు దృష్టి మళ్ళేందుకే పార్లమెంట్ సభ్యుడు చామల. కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గత సోమవారం హరీష్ రావులపై ఫిర్యాదు చేసినట్టు ఆయన ఆరోపించారు.ఎమ్మెల్యే స్వగ్రామమైన సైదాపురం, మాసాయిపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 726లో సుమారు 15 ఎకరాల భూమిని రైతులను మోసం చేసి స్పెక్ట్రా వెంచర్ కు విక్రయించాలని అన్నారు.సదరు వెంచర్ను డెవలప్మెంట్ చేసి ప్లాట్లు విక్రయిస్తామని కస్టమర్లను మోసం చేసి ప్లాట్లు విక్రయించి వీరిని మోసం చేశాడన్నారు.వెంచర్ లో ఎలాంటి డెవలప్మెంట్ చేయకుండా ఉ ఒడటంతో కస్టమర్లకు ప్లాట్లు ఎక్కడున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.ఎమ్మెల్యే చేసిన మోసంతో కష్టమర్లకు ప్లాటు దొరకడం లేదని దీనిపై విచారణ చేపట్టాలని కోరారు. రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో సర్వేనెంబర్ 322లో 600 ఎకరాలు సీలింగ్ భూమిని ఇలాంటి డాక్యుమెంట్ లేకుండా అక్రమంగా తన పేరున క్రమబద్ధీకరించుకున్నాడని పోలీసుల దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం సుమారు రూ. 200 కోట్ల విలువచేసే 100 ఎకరాల భూములను అక్రమార్గంలో సంపాదించాడని తుర్కపల్లికి చెందిన సాధారణ వ్యక్తి ఏసీబీ ఆదాయ పనుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడని దీనిపై సమగ్రంగా విచారించాలన్నారు. బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సుమారు 20 ఎకరాల భూమిని వివాదం ఉండగా సెటిల్మెంట్ చేసి తీసుకున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు.రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో ఎలాంటి పరిపాల అనుమతులు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే క్రషర్ నిర్మాణం చేపట్టారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు అన్నారు. హైదరాబాదులోని ఉప్పల్ చెరుకట్ట వద్ద ఎకరం భూమి,నాగోల్ లోని రూ.13 కోట్ల భవనం బంజారాహిల్స్ లోని రూ.13 కోట్ల విల్లాస్ తదితర స్థిరాస్తులు ఎలా కొనుగోలు చేశారు. సాంబార్ కొండ కింద నిర్మాణంలో ఉన్న పార్కింగ్, చెరువు ఎలిపాడు ప్రాంతంలో మట్టి కాంట్రాక్టు లో కాంట్రాక్టుకు డబ్బులు చెల్లించకుండా అక్రమాలకు పాల్పడి సుమారు 50 కోట్లు అప్పనంగా స్వాహా చేసినట్టు తమ దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పి అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మిట్ట వెంకటయ్య,కసావు శ్రీనివాస్, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి,పేరు పాయింట్ సత్యనారాయణ,కొన్యాల నరసింహారెడ్డి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాల నిర్వహణ





ఆలేరు అక్టోబర్ 28 (నిజం చెపుతాం) ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ లక్ష్మి వీరనారయణ స్వామి ఆలయప్రాంగణంలో వేద పండితులు పాండురంగ శాస్త్రి,సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆధ్వర్యంలో కార్తీకమాస సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత వైబోవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిద్ధాంతి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ అన్నవరంలో సత్యనారాయణ స్వామి కొలనుపాక లోని వీరనారాయణ స్వామి ఇద్దరు ఒకే సాములని వారు అన్నారు. భక్తులు ప్రసన్న, పెద్ద లక్ష్మీ, మాట్లాడుతూ సామూహికంగా సత్యనారాయణ వ్రతాన్ని ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.గ్రామంలోని పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని వారు భగవంతుని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కవిత, శిరీష,లావణ్య,లలిత, సుమ, అరుణ, చండీశ్వర్, శ్రీనివాస్, నర్సింలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి తెలుపుతూ ర్యాలీ..



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 28(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్,సూచనల మేరకు ఏసిపి ట్రాఫిక్ భువనగిరి,ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ట్రాఫిక్ సిఐ– మధుసూదన్,ఎస్ఐ లు లక్ష్మణ్,ప్రవీణ్ మరియు ట్రాఫిక్ సిబ్బంది ఆటో యూనియన్ డ్రైవరులతో కలిసి భువనగిరి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ భువనగిరి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి మొదలై వినాయక చౌరస్తా మీదుగా వెళ్ళి ప్రిన్స్ కార్నర్ వద్ద వెనకకు తిరిగి జూనియర్ కాలేజీ వద్ద ముగియడం జరిగింది.

ఇట్టి కార్యక్రమములో ఏసిపి ట్రాఫిక్ భువనగిరి,ప్రభాకర్ రెడ్డి,భువనగిరి ట్రాఫిక్ సిఐ మధుసూదన్,ఎస్ఐ లక్ష్మణ్,ఆర్ఎస్ఐ ప్రవీణ్ కుమార్,ఇతర ట్రాఫిక్ సిబ్బంది మరియు ఆటో యూనియన్ డ్రైవరు అసోసియేషన్ లీడర్స్ ఇమ్రాన్,రాణా వెంకటేష్,గొల్ల కృష్ణ, కొమ్ము జగదీష్ మరియు ఇతర ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



ఆత్మకూర్(ఎం) అక్టోబర్ 28 (నిజం చెపుతాం) లింగరాజుపల్లి గ్రామంలో ఉదయం బుషి గణేష్(26) తండ్రి నర్సింహ వృత్తి ఆటో కార్మికుడు తల్లి వ్యవసాయ కూలీ కుమారుడు ఇంటి నిర్మాణానికి నాటిన ఇనప పైపును తండ్రి కొడుకు ఇద్దరు కలిసి తీసే క్రమంలో 11కేవి విద్యుత్ వైర్ కు తగలడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు తండ్రి స్వల్ప షాక్ తో బయటపడ్డాడు. ఈ ఘటన వలన కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు ఈ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండి ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు అన్నారు.

# చౌటుప్పల్ చెరువులోకి భారీగా వర్షపు నీరు







**- చౌటుప్పల్ చెరువును సందర్శించిన అధికారులు**

**- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తమంగా ఉండాలని సూచన**

చౌటుప్పల్,అక్టోబర్28(నిజం చెపుతాం): మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో చౌటుప్పల్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం కారణంగా ఎగువన ఉన్న లక్కారం చెరువు నుండి అలుగు ద్వారా చౌటుప్పల్ చెరువులోకి భారీగా నీరు ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,తహసిల్దార్ వీరాబాయి చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి,ఆర్ఐ సుధాకర్ లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం మధ్యాహ్నం చౌటుప్పల్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ ప్రభావంతో రాబోవు రెండు రోజుల వరకు భారీ వర్షాల కారణంగా ఎగువ గ్రామాల నుండి వచ్చే వరద ప్రభావం వలన చౌటుప్పల్ చెరువు నిండే అవకాశం ఉంది. కాబట్టి పట్టణ ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నాయకులు కాసర్ల శ్రీనివాసరెడ్డి మొగుదాల రమేష్ గౌడ్,కామిశెట్టి భాస్కర్ గుప్తా,సందగల్ల సతీష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



వలిగొండ అక్టోబర్ 28 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని ఆదర్శ, కస్తూర్బా పాఠశాలలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ భాస్కరరావు మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రతల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్లు తనిఖీ చేశారు. వర్షాల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం



**- సైకిల్ ర్యాలీనీ ప్రారంభించి ర్యాలిలో పాల్గొన్న ఎస్ఐ భాస్కర్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్ 28:(నిజం చెపుతాం) దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయం. వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు సమాజ సేవలో నిబద్ధతతో ముందుకు సాగి ఈ సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజల్లోసామాజిక బాధ్యత, దేశభక్తి స్ఫూర్తి పెంపొందించాలని స్థానిక ఎస్ఐ భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోచంపల్లి థియేటర్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు వరకు మండల పోలీసుశాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. మండల ఎస్సై భాస్కర్ రెడ్డి సైకిల్ ర్యాలీని ప్రారంభించి, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాత్రికేయులు, యువతతో కలిసి సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో జెండానిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని, పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీసు అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో, సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు. విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు అయ్యప్ప విగ్ర హ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం



హుజూర్నగర్ మండలం అక్టోబర్ 27 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయము నందు అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామి విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో కర్ణ వెంకటరెడ్డి సుమలత దంపతులు అయ్యప్ప స్వామి విగ్రహం సుమారు 25 వేల రూపాయలతో వారు స్వాములకు విగ్రహం ఇప్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో విగ్రహాన్ని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం మరియు విగ్రహానికి అభిషేకములు కుంకుమాభిషేకం పస్వాభిషేకం గంధమాభిషేకం ఆకు పూజ పంచామృతములు తో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం గురు స్వామి సోమవారపు వెంకట బ్రహ్మ స్వామి వారిచే ఎంతో ఘనంగా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ స్వాములు జానపాటి అచ్చయ్య స్వామి చెడపంగు వెంకటేశ్వర స్వామి మూలగంటి సుధాకర్ రెడ్డి స్వామి నర్సింగ్ శంకర్ స్వామి లచ్చిరెడ్డి స్వామి కోటిరెడ్డి స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కదిరి వెంకటరెడ్డిస్ కన్న స్వాములు అయ్యప్ప స్వాములు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కారణ విజయవంతం చేసినారు

# వరి ధాన్యం కోనుగోలు కేంద్రం ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి



నేరేడుచర్ల, అక్టోబర్ 28/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి 28/10/2025 నాడు మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కోనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నేరేడుచర్ల నందు సంఘ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సైదులు గౌడ్, వ్యవసాయ అధికారి జావిద్, సంఘం సీఈఓ శ్రీనివాస్, క్లర్క్ రామచంద్రారెడ్డి , వైస్ చైర్మన్ కొప్పుల రామ్ రెడ్డి పాలకవర్గ సభ్యులు పోరెడ్డి పద్మా రాంరెడ్డి, దేవులపల్లి శంకరాచారి, తాళ్ల సురేష్ రెడ్డి, కట్టా సత్యనారాయణ రెడ్డి, నూకల వెంకట్ రెడ్డి వేముల ఫ్రాన్సిస్, మండల, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు,మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాస్, సైదిరెడ్డి మాజీ సర్పంచ్ చింత మల్ల సైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాస్ రెడ్డి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి రైతులు కొణతం నర్సిరెడ్డి, తాళ్ల రవీందర్ రెడ్డి, అనంతరెడ్డి,రామ్ రెడ్డి వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు పీఏసీఎస్ సిబ్బంది వెంకటరెడ్డి, మధు రెడ్డి, చందమల్ల నాగేష్, వెంకట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైఫల్యమా లేక అధికారుల నిర్లక్ష్యం...రైతులకు శాపమే



**- బోనస్ ఆశ చూపి రైతులకు టోకరా**

**- యాసంగి బోనస్ డబ్బులు పడేదాకా ఐకెపిలను ఆపాలి**

గరిడేపల్లి అక్టోబర్ 28( నిజం చెపుతాం )యాసంగి బోనస్ డబ్బులు రైతులకి తక్షణమే వేసి ఖరీఫ్ వడ్లను తీసుకోవాలని కౌలు రైతు త్రిపురం లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్వింటాల్ ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తానని ప్రకటన చేసి యాసంగి వడ్లకు ఇంతవరకు వేయలేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం అధికారుల నిర్లక్ష్యమా అని అన్నారు. ముందు ఒక మాట వెనక ఒక మాట మార్చడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఖరీఫ్ పంట కొనుగోలు కంటే ముందే గత యాసంగి ధాన్యం బోనస్ రైతులకు వేయాలని అన్నారు. రైతులు సన్న రకం దాన్యం వేయడం వలన పెట్టుబడి ఎక్కువ వస్తుందని అన్నారు. తక్షణమే యాసంగి బోనస్ వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బ రాంరెడ్డి, కాకునూరీ కృష్ణారెడ్డి, నవీన్ రెడ్డి, సైదిరెడ్డి, అప్పిరెడ్డి, భాస్కర్, సైదులు, సైదా, కృష్ణారెడ్డి, నాగలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి



**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి అక్టోబర్ 28 (నిజం చెపుతాం)బంగాళాఖాతంలో ఏర్పడిన పెనుతుపాన్ వలన, వరి పంట చేతికి వచ్చే సమయం లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరిపొలాలు మొత్తం పడిపోయి, రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయివున్నారని, ప్రభుత్వం వెంటనే అధికారులతో సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు గరిడేపల్లి మండలం గానుగు బండ గ్రామంలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటలను రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి, వ్యవసాయం కోసం పెట్టుబడులకు పైసలు లేక, వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట పండించుకొని, ఇంకో 20 రోజులలో పంట చేతికి వస్తుందనే తరుణంలో అనుకోకుండా, ప్రకృతి కన్నెర్ర చేసి వర్షాలు పడటం వలన గరిడేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో చాలా వరకు వరి పంటలు నేలకొరిగి క్రింద పడినాయని ఆయన అన్నారు. గాలి వానకు పంట మొత్తం కింద పడటం వలన రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారని, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావనే బాధలో రైతులు ఉన్నారని, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి, పంట నష్టపోయిన రైతులను ఆదుకొని, ప్రభుత్వం రైతులకు తామున్నామనే భరోసా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం నాయకులు కట్టా నర్సింహారావు, సురభి వెంకన్న, మెండే నాగయ్య కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయము నందు క్షేత్రపాలకుడుకు ఘనంగా పూజా కార్యక్రమం



హుజూర్నగర్ మండలం అక్టోబర్ 28 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బూరుగడ్డ లో వేచి ఉన్నశ్రీ ఆది వరహాల లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకం 108 తమలపాకులుచే ఆకు పూజ గంధం సింధూరం పానకం వడపప్పు పనులు నారికేలము పులిహోర వడమాల ప్రసాద నివేదలతో పూలదండ అలంకరణ సహిత పూజ కార్యక్రమం ఈరోజు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి సహకరించిన వారు కర్నాటి శ్రీనివాస్ పద్మ దంపతులు ఎస్పీ శ్రీనివాస్ కవిత దంపతులు మరియు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముడం బై హరీష్ కుమార్ ఆచార్యులు పి శ్రీనివాసచార్యులు మరియు య రగాని గురవయ్య సురభి సైదులు గుర్రం వెంకన్న గూడెపూ బ్రహ్మం పెనుబల్లి వెంకన్న వీరబాబు సైదులు మరియు ముదుంబై లక్ష్మి అనసూయమ్మ అరుణమ్మ పద్మ వీరమ్మ కావ్య సరిత ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ శ్రీనివాసరెడ్డి వై రమేష్ ఉపేందర్ తదితర సిబ్బంది అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

# సిపిఐ శత వార్షికోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి



మఠంపల్లి మండలం అక్టోబర్ 28 నిజం చెపుతాం న్యూస్ రూరల్ మఠంపల్లి మండలం రూరల్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధనుంజయ నాయుడు మరియు సిపిఐ మండల కార్యదర్శి అమరవరపు పున్నయ్య కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజ్ సూర్యనారాయణ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ డిసెంబర్ 26 తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని అందుకు శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరినారు భారత పార్లమెంటు చరిత్రలో 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని భారతదేశంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో పాల్గొన్న ఏకైక పార్టీ సిపిఐ అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచి భారతదేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని వివరణ చేసిన మహోన్నత చరిత్ర సిపిఐ పార్టీ అని అన్నారు బ్రిటిష్ కాలం నుంచి ఈనాటి వరకు కార్మికుల రక్షణ కోసం అనేక పోరాటాలు చేసి చట్టాలు సాధించి కార్మికులకు అండగా ఉన్న ఏఐటీయూసీకి మాతృ సంస్థ కూడా సిపిఐ అని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు కొరకు ఏఎస్ఎఫ్ఐ యువజనలు కొరకు ఏఐవైఎఫ్ కార్మికుల కొరకు ఏఐటీయూసీ మహిళల కొరకు మహిళా సమైక్య గీతా పనివాళ్ల సంఘం బీసీ హక్కుల సాధన సమితి వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం లాంటి అనేక సంఘాలు నిర్మించి సాకలిగా దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో ఉన్న ఏకాక వామపక్ష పార్టీ సిపి అని అన్నారు ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు మూడు నెలల చట్టాలు తెచ్చి దేశవ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమించి కేంద్ర ప్రభుత్వం నడల వంచ నల్ల చట్టాల ఉపసంహరించికునేలా ఉద్యమించిది కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు డిసెంబర్ 26 తేదీ వరకు గ్రామ గ్రామాన కరపత్రాలు ద్వారా ప్రచారం చేసి ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించినమని కమిటీ పార్టీ అభిమానులు వామపాక్ష అభిమానులు అభ్యుదయవాదులు కదిలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం




**- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ని సమావేశం మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లతో స వ ా ఎ ే శ ం నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వారం రోజుల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, బ్యాంకు గ్యారంటీలు ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. గత సీజన్లలో ఆయా మిల్లర్లు వారు పూర్తి చేసిన సీ ఎం ఆర్ కు అనుగుణంగా నిబంధనల ప్రకారమే బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. లేని పక్షంలో కొత్త ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు.ఈ సారి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని, 80 శాతం సన్న ధాన్యమే రాబోతుందని చెప్పారు. ఈ సారి ఎఫ్ ఏ క్యూ ప్రమాణలకు అనుగుణంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కాబట్టి, ధాన్యం కేటాయింపులు పొందడానికి మిల్లర్లు గతంలో ఉన్న పెండింగ్ పూర్తి చేసుకోవాలని సూచించారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, ఇతర అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఆహ్వానం

**- పెద్దపల్లి జిల్లా మై భారత్ ఆధ్వర్యంలో..జిల్లా స్థాయి క్రీడా పోటీలు**

రామగుండం అక్టోబర్ 28,(నిజం న్యూస్)మై భారత్ (మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ అఫైర్స్ ) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక 963/2024 ఆధ్వర్యంలో..పెద్దపల్లి ఐటిఐ కళాశాల మైదానంలో "డిస్టిక్ లెవెల్ క్రీడా"పోటీలు (టోర్నమెంట్) నిర్వహించడం జరుగుతుంది.తేదీ: 31.10.2025 నుండి, 01.11.2025 వరకు నిర్వహించబడును. టోర్నమెంట్లో భాగంగా.. వాలీబాల్,కబడ్డీ, రన్నింగ్,షార్ట్ పుట్ , బ్యాట్మెంటన్,చెస్,పై టోర్నమెంట్ నిర్వహించబడును,పోటీల్లో పాల్గొని క్రీడాకారుల వయసు.15-29 లోపు గల, పురుషులు మరియు మహిళలు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరారు.రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసినదిగా ఆర్గనైజర్స్ రేషవేణి మహేష్ : 7993604489. రాకేష్ : 7780674425 (వాలీబాల్ )వేగోళం రిషి 9390559514(కబడ్డీ )కర్ణాకర్ రెడ్డి 9908133143.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓలు




రామగుండం అక్టోబర్ 28, (నిజం న్యూస్) గ్రూప్ -1 నియామకాల లో భాగంగా..పెద్దపెల్లి జిల్లాకు కేటాయించిన 3 ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి,609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత,446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించడం జరిగింది. కంకణాల శ్రీజ రెడ్డి ను మంథని ఎంపీడీవో గా, వేముల సుమ లతను అంతర్గాం ఎంపీడీవో గా,సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఓ గా కలెక్టర్ కేటాయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదండాపూర్ ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్సీ కవిత



జడ్చర్ల అక్టోబర్ 28 (నిజం చెపుతాం) పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టునిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఉదండాపూర్ ప్రాజెక్టును తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ప్రాజెక్టును పరిశీలించి అక్కడ ఉన్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం జాప్యం అందాల్సిన పరిహారం ఆర్ ప్యాకేజ్ పెంపకంపై బాధితులు కవితకు వివరించారు. అనంతరం ఉదండాపూర్ గ్రామంలో కవిత పర్యటించారు.

# డయాలసిస్ విభాగాన్ని క్రిటికల్ కేర్ భవనంలోకి తరలించేందుకు చర్యలు




**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కేంద్రం శివారులో ఉన్న మెటర్నిటీ చైల్డ్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో వర్షపు నీటి నిల్వను పరిశీలించిన కలెక్టర్ నిల్వ లేకుండా చేసేందుకు డ్రైనేజ్ కాలువలను నిర్మించి నీరు బయటకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనం వెనుక వైపున ఇంకుడు గుంతలను తవ్వించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎం సి హెచ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెజర్ ఆక్సిజన్ ప్లాంట్ విభాగాన్ని పరిశీలించి వేగంగా వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. ఎం.సీ.హెచ్ తోపాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో త్వరితగతిన ఆక్సిజన్ వెంటిలెటర్ సదుపాయాన్ని వాడుకలోకి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీజీఎంఎస్ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న డయాలసిస్ విభాగం మొదటి అంతస్తులో ఉన్నందున రోగులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి నవంబర్ 1 నాటికి జీజీహెచ్ లో ఉన్న డయాలసిస్ విభాగాన్ని నూతనంగా నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ భవనంలోకి తరలించేందుకు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. టీ హబ్ లో రిపేరుకు గురైన బయో కెమిస్ట్రీ యంత్రాన్ని వేగంగా మరమ్మతులు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ కు ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, సూపర్డెంట్ రంగారావు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఆర్ ఎం ఓ బంగారయ్య ,టి జి ఎస్ ఎమ్ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# మధుమేహం వ్యాధిగ్రస్తులకు రెటినోపతి వైద్య పరీక్షలు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ కళాశాల ఆప్తాల మాల జి డిపార్ట్మెంట్ ఇన్చార్జితో రెటినోపతి వ్యాధి నివారణపై సమీక్ష నిర్వహించారు.ఈ వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు రెటినోస్కోపీ అనే అత్యాధునిక సాంకేతిక పరికరాన్ని వనపర్తి జిల్లాకు అవసరమైన మేరకు కొనుగోలు చేసి నవంబర్ 14 నుండి 100 రోజులపాటు పి.హెచ్.సి వారిగా గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ఇంటింటికి తిరిగి మధుమేహం వ్యాధిగ్రస్తులకు రెటినోపతి వైద్య పరీక్షలు నిర్వహించాలని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.గత సంవత్సరంలో జిల్లాలోని ఇంటింటికి వెళ్లి 30 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 20,000 మంది మధుమేహం వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, వారందరికీ ఒక షెడ్యూల్ ప్రకారం గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఇందులో పాజిటివ్ వచ్చినవారికి గుర్తించి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అవసరమైన వారికి సరోజినీ హాస్పిటల్ లేదా ఎల్వీ ప్రసాద్,పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ కు సిఫారసు చేయాలని సూచించారు. ఇందుకు తగిన కార్యాచరణ సిద్ధం చేసి వనపర్తి జిల్లాలో ఏ ఒక్కరూ రెటినోపతి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.జిల్లా మెడికల్ కళాశాల ఆప్తల్ మాలజీ విభాగము మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఈ వంద రోజుల వైద్య పరీక్షల కార్యాచరణ ప్రక్రియ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, నోడల్ అధికారి డాక్టర్ రియాశ్రీ, ఆప్తాలమాలజీ హెచ్.ఓ. డి డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం)

మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి జిల్లా స్థాయి బాలల పరిరక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందుకు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బందితో పాటు పోలీస్ అధికారులు, విద్యా, వైద్యం, సంక్షేమ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతినెల ప్రతి మండలము గ్రామంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలని అందులో పూజారులను, కుల పెద్దలను, ప్రజలను పిలిపించి బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరంగా చెప్పాలని, ఒకవేళ బాల్య వివాహాలు చేస్తే కేసు పెట్టి తీసుకునే తదుపరి చర్యల పై అవగాహన కల్పించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పోలీస్, ఉపాధ్యాయులు, రెవెన్యూ తదితర సిబ్బంది బాల్య వివాహాలు అరికట్టడానికి కలిసికట్టుగా పనిచేస్తే ఫలితాలు ఉంటాయని తెలిపారు.ముఖ్యంగా బడి మానేసిన అమ్మాయిలను గుర్తించాలని వారితో ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు తప్పకుండా మాట్లాడి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ బాల్య వివాహానికి సహకరించే ప్రతి ఒక్కరి పై కేసు నమోదు చేయడం జరుగుతుందనీ వారిని బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. మధ్యలో చదువు మానేసిన ప్రతి అమ్మాయిని గుర్తించి వారిని కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి విద్యాలయాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 36 బాల్య వివాహాలు జరుగకుండా ఆపి బాధ్యుల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, పి.డి. డీఆర్డీఓ ఉమా దేవి, డి.సి.పి. ఒ రాంబాబు, జిల్లా అధికారులు, సి.ఐ. లు , సి.డి.పి.ఒ లు, సూపర్వైజర్లు, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, మహిళా సంఘాల అధ్యక్షులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ ర్యాలీ








మహబూబాబాద్, అక్టోబర్, 28, క్రైమ్ రిపోర్టర్ (నిజం న్యూస్) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు ఉదయం మహబూబాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ సుధీర్ రంగనాథ్ కేకన్ ఆదేశానుసారంగా పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా ఇన్స్పెక్టర్లు మహేందర్ రెడ్డి సర్వయ్య మాట్లాడుతూ మానుకోట రూరల్ మరియు టౌన్ పరిధి విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించరు ప్రాణత్యాగం చేసిన పోలీసులకు శ్రద్ధాంజలి. ఘటించారు అమరులైన పోలీసు కుటుంబాలకు మేము అండగా ఉంటామని తెలియజేశారు ఈ ర్యాలీలో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి రూరల్ సీఐ సర్వయ్య టౌన్, రూరల్, ఎస్ఐలు ప్రశాంత్ వెంకటేశ్వర్లు శివ, దీపిక, సతీష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# టీకాలతో పశువుల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి





**- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

జయశంకర్ భూపాలపల్లి,రేగొండ(నిజం న్యూస్)అక్టోబర్28: పశువులకు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో కలిసి పాల్గొన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసిన అనంతరం మంత్రి మాట్లాడారు. పశువులకు టీకాలు వేయించటం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి, వ్యాధుల ప్రభావం తగ్గుతుందన్నారు. గాలికుంటు వంటి వ్యాధులు పశువుల పాలు, ఉత్పత్తితో పాటు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. ప్రతీ ఒక్క రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మంత్రి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... పశు సంపద తోడు ఉంటేనే వ్యవసాయం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మన ఇళ్లల్లో పశుసంపద ఉంటే ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతులు పశువులకు సరైన పోషకాలు కలిగిన దాణా మరియు మేత అందిస్తే పాల దిగుబడి పెరగడంతో పాటు వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉంటాయన్నారు. ముఖ్యంగా చూడి పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించడం తప్పనిసరి అని ఎమ్మెల్యే అన్నారు.

# నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- 2 రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు**
**- 48 గంటలో.. రైతులకు ధాన్యం డబ్బులు జమ**
**- కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి**
**- ధాన్యం,పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



రామగుండం అక్టోబర్ 28,( నిజం న్యూస్)నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి,సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు.100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు,టార్పాలిన్ కవర్లు,తేమ యంత్రాలు,ప్యాడీ క్లీనర్లు,ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని,హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని అన్నారు. ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని,48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు.నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని,జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు.పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా..స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు.కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో ఓదెల,శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాలపరిధిలో మొక్కజోన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజోన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు. నవంబర్ 7 లోపు,కౌలు రైతులు,భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సమస్యకు పరిష్కారం



బాలానగర్ అక్టోబర్ 28, (నిజం చెపుతాం) ముంబైలో సీసీఐ చైర్మన్ ను మంత్రి కోమటిరెడ్డి తో పాటు కలిసి పత్తి రైతుల సమస్యను వివరించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్రం లో పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడానికి సహకరిస్తానని హామీ ఇచ్చిన సీసీఐ చైర్మెన్ జడ్చర్ల నియోజకవర్గంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని బాలానగర్ మండలం చెందిన రైతులు షాద్ నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో తాము పండించిన పత్తిని అమ్ముకోవడానికి అనుమతులు ఇస్తామని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) సిఎండి లలిత్ కుమార్ గుప్తా హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు. దీంతో తాము పండించిన పంటను అమ్ముకోవడానికి బాలానగర్ ప్రాంత రైతులు ప్రస్తుతం పడుతున్న ఇబ్బందులు తీరిపోతాయని చెప్పారు. ముంబైలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కార్యాలయంలో మంగళవారం చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారితో పాటుగా వెళ్లి కలిశామని ఈ సందర్భంగా నియోజకవర్గంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులపై ఆయనతో చర్చించి వాటి పరిష్కారానికి వినతిపత్రాన్ని అందజేసామని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. బాలానగర్ మండలానికి చెందిన పత్తి రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న జడ్చర్ల పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. బాలానగర్ కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న షాద్నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో వారి పంటను అమ్ముకోవడానికి రైతులను అనుమతించకపోవడంతో దూరభారమైనప్పటికీ జడ్చర్ల కు వారు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. దీని వల్ల రవాణ ఖర్చులు రెట్టింపు. పురుగు నిరోధక విత్తనాలపై పరిశోధన, పంపిణీ బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి లలిత్ కుమార్ గుప్తా కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిస్ట్రిక్ క్లబ్ ఎం,సి మెంబెర్‌గా ఎన్నికైన బాద్మి ధ్రువ



జడ్చర్ల అక్టోబర్ 28 (నిజం చెపుతాం) ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో జరిగిన డిస్ట్రిక్ క్లబ్ ఎన్నికల్లో జడ్చర్ల పట్టణానికి చెందిన బాద్మి ధ్రువ 433 ఓట్లు సాధించి యం,సి మెంబర్ ఎన్నికవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి ఎ.పి జితేందర్ రెడ్డి, మరియు స్థానిక శాసన సభ్యులు జనం పల్లి అనిరుధ్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర సంగీత నాటక రంగ అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివ కుమార్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని , క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# స్పర్శ వేదిశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన కల్వకుంట్ల కవిత



జడ్చర్ల అక్టోబర్ 28 (నిజం చెపుతాం) మంగళవారం మండలంలోని వివిధ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మీ నాంబరం స్పర్శవేదిశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు కల్వకుంట్ల కవిత కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికినారు కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో స్వామి దర్శించుకోవడం నాకు సంతోషాన్ని ఇచ్చిందని ఆలయం బాగుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ పర్వతాలు భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం...

**- ఇండ్ల పంపిణీ జరగకుంటే దశలవారీగా పోరాటాన్ని ఉదృతం చేస్తాం.**
**- సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, యాకుబ్.**



తొర్రూరు అక్టోబర్ 28(నిజం చెప్పుతాం)తొర్రూర్ లో కట్టి నిర్మాణం పూర్తయిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్లను పంచాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర నుండి దుబ్బ తండ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నా అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. అనంతరం డబల్ బెడ్ రూమ్ లు పంచాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న అశోక్ ,యాకుబ్ లు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 208 ఇళ్లను గత ప్రభుత్వం పంచకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం ఏర్పడి కూడా రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా ఈ ప్రభుత్వం కూడా పంచడానికి సిద్ధంగా లేకపోవడం అత్యంత దుర్మార్గమని వారు అన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తయి నాలుగు సంవత్సరాలు దాటి, అవి శిథిలావస్థకు చేరుతున్నప్పటికీ కూడా ఇండ్లను పంపిణీ చేయడం లేదని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా అనేక ఉద్యమాలు పోరాటాలు చేసి పలు దఫాలుగా మండలాధికారులను, జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్యే ను కలిసిన లాభం లేకపోవడం వల్ల పేదలందరినీ కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. దానిలో భాగంగానే ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఇండ్లు పంచాలని డిమాండ్ తో ఉన్న వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి ఇండ్లు పంపిణీ చేయకుంటే లబ్ధిదారులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు గనుక దర్గయ్య మార్క సాంబయ్య కొమనబోయిన యాకయ్య , జమ్ముల శ్రీను, అమీర్, శోభ, వరలక్ష్మి, అమీనా, సెమినా, భవాని ,రాధా, గద్దల మంజుల, రేణుక, శ్రీలత, బాధ నాగమణి, వసంత, స్వరూప, ఎడ్ల ధర్మయ్య కృష్ణ అఖిల్, రెడ్డెబోయిన నరేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

రామగుండం అక్టోబర్ 28,( నిజం న్యూస్)అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు.అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్,విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ



బయ్యారం:అక్టోబర్.28.(నిజం చెపుతాం) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని బయ్యారం పోలీస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో సీఐ రవి కుమార్,ఎస్ఐలు తిరుపతి,మైబుబితో పాటు,యువత,చిన్నారులు,,పోలీస్ సిబ్బంది ఉత్సహంగా పాల్గోన్నారు.ఈ సైకిల్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ నుండి గాంధీ సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు లోని అంబేద్కర్ సెంటర్ నుండి మళ్ళీ తిరిగి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు ఉత్సహపర్చారు.ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని,అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ర్యాలీలో హెడ్ కానిస్టేబుల్స్ పాపారావు,స్వరన్, కానిస్టేబుల్స్ మాగ్బుల్ పాషా,సుబ్రామణ్యం, కోటేశ్వరరావు,హరిదాస్,మహేష్,కనక, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ హై 69వ క్రీడోత్సవాలు తొర్రూర్ జోన్ లో జెడ్పిహెచ్ఎస్ చెర్లపాలెంలో



తొర్రూరు అక్టోబర్ 28(నిజం చెప్పుతాం) నిర్వహించిన కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న సెయింట్ సావియో పాఠశాల నుండి వాలీబాల్ మరియు కబడ్డీ క్రీడల్లో పాల్గొన్నారు ఇందులో పదిమంది విద్యార్థులు ఆటల పోటీలలో గెలుపొందగా ఐదుగురు జిల్లా స్థాయికి ఎంపిక అయినారు ఇందుకుగాను ఎనిమిది గోల్డ్ మెడల్స్ రెండు సిల్వర్ మెడల్స్ లభించాయి ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మొగుళ్ళ రవీంద్రనాథ్ గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ అందజేస్తూ వారిని మరియు ఫిజికల్ డైరెక్టర్ సోమన్న ప్రశంసించారు. అండర్ 14 విభాగంలో మంద .అక్షిత, బీ. యాకు అండర్ 17 విభాగంలో ఈ కార్తీక్ జి లోకేష్ ఎస్ ఐశ్వర్య పిల్లల్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను ఎంతో కొనియాడారు.

# పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సామాజిక సమస్యలపై కళాజాత ప్రదర్శన..





బయ్యారం:అక్టోబర్.28.(నిజం చెపుతాం)బయ్యారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వెంకట్రామపురం గ్రామంలో మూఢనమ్మకాలు,మహిళలపై అత్యచారాలు,వేధింపులు, డయల్100,బాణామతి తదితర అంశాలపై కళాజాత బృందం అవగాహన కల్పించింది.ఈ సందర్భంగా సీఐ రవి కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్,గంజాయి, ఆన్లైన్ గేమింగ్,సీసీ కెమెరాల ప్రాధాన్యత,మహిళలు-చిన్నారుల రక్షణ,సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, అపరిచిత వ్యక్తులు,అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేయాలని ఎస్సై తిరుపతి సూచించారు.అనంతరం కళాజాత బృందం తన ప్రదర్శనల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాజాత ఇంచార్జ్ వడ్లకుండ సతీష్, మదాకు తిరుపతి,మచ్చ పృథ్వీ రాజ్,హెడ్ కానిస్టేబుల్ స్వరన్ కుమార్,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో పర్యటించిన మంత్రి వాసం శెట్టి సుభాష్



మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో మంగళవారం రాష్ట్ర కార్మికులు,కర్మాగారాల శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ విస్తృతంగా పర్యటించారు. మొదా తుఫాన్ ప్రభావం కారణంగా మంత్రి సుభాష్ మచిలీపట్నం,పరిసర ప్రాంతాల్లో పర్యటించారు.రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు లతో కలిసి మంగినపూడి బీచ్ ను సందర్శించారు.తుఫాన్ కారణంగా తీసుకుంటున్న చర్యలు గురించి అధికారాల నుండి వివరాలు తెలుసుకున్నారు.అలాగే మండల పరిధిలోని పునరావాస కేంద్రాలకు వెళ్లారు.అక్కడ చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిచర్యలు తీసుకున్నామని చెప్పారు.తుఫాన్ కారణంగా ప్రజల భద్రత కోసం 222 పునరావాస కేంద్రాలను గుర్తించామని,వీటిలో 162 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే 2,497 కుటుంబాలకు కావలసిన త్రాగు నీరు,ఆహారం,తదితర నిత్యవసర సరుకులు తో పాటు మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు.ఇప్పటికే ఎన్డీ ఆర్ ఎఫ్ బృందాలను సిద్ధం చేశామని,అవసరమైతే పూర్తి సహకారం అందించేందుకు నావికాదళం,సైనికాదళం కూడా సిద్ధంగా వున్నాయని అన్నారు.అలాగే జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉన్నాయని,విపత్కర పరిస్థితిని ఎదుర్కోవటానికి సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ప్రజలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు లు మంత్రి సుభాష్ కు తీసుకున్న ఏర్పాట్లుగురించి వివరించారు.ం

# సీనియర్ సి.ఆర్.పి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల,గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



రామగుండం అక్టోబర్ 28, (నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సి ఆర్ పి సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మండల,గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-సెర్ప్ సి.ఇ.ఓ.ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లాలో వరంగల్ మహా సమాఖ్య ఆధ్వర్యంలో.. సీనియర్
8 మంది సి.ఆర్. పి ల చే,13 మండలాల్లో 15 మండల సమాఖ్యలకు,12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణ లు/అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, మండల,గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి.ఆర్.పి.ల ద్వారా,ఆయా మండలాలలో సంస్థాగత నిర్మాణం, ఆదర్శవంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని,ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో..డిఆర్డిఓ కాళిందని,అదనపు డిఆర్డిఓ బి రవీందర్,డి.పి.య%శీ%.కే. రవి,జిల్లా సమాఖ్య ఓబీలు,తదితరులు హాజరైనారు.

# ఎంతటి విపత్తునైనా ఎదుర్కొంటాము





**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**
**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- వార్డుల్లో పర్యటించిన కొల్లు**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.రాష్ట్రంలో ఏర్పడిన మొదా తుఫాన్ కారణంగా ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని,దానిని ఎదుర్కోవటానికి పూర్తి సన్నద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో మంత్రి కొల్లు రవీంద్ర విస్తృతంగా పర్యటించారు. నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న ప్రజలను పరామర్శించారు.తుఫాన్ గురించి ఎటువంటి ఆందోళన పెట్టుకోవద్దని ధైర్యం చెప్పారు.అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉందని భరోసా కల్పించారు.వార్డుల్లో ఉన్న మురుగుపారుదాలను పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు అప్రమత్తతతో ఉండాలని,సాధ్యమైనంతవరకు బయటకు రావద్దని కోరారు.ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.పాతబడిన గృహాలలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు.ఇప్పటికే ప్రజల రక్షణ నిమిత్తం పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని,అవసరమైతే అక్కడకు వెళ్లాలని కోరారు.బందరు మండలంలో ముందస్తు జాగ్రత్తగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.పూర్తి స్థాయిలో వైద్య , ఆరోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉన్నారనీ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా,కుంచెనాని,లోగిశెట్టి వెంకట స్వామి,బచ్చుల అనిల్,పద్మ,పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో గ్రామంలో సుడిగాలి పర్యటన చేసిన సర్పంచ్ సతీష్ రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 28..,నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో మొంథా తుఫాన్ ప్రభావం గురించి రెండవరోజు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పూరిగుడిసెల్లో ఉన్న వృద్ధులను పునరావాస కేంద్రాలకు తరలించారు.సర్పంచ్ గ్రామస్థులు,కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాల గురించి వివరించారు.అదేవిధంగా కాచి చల్లార్చిన నీళ్లు మాత్రమే తాగాలని,ఎలాంటి ప్రయాణాలు చేయకూడదని,సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సర్పంచ్ సూచించారు. గ్రామంలో ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య ఆయుస్మాన్ మందిర్ వద్ద ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని అవసరమైన ఆరోగ్య సేవలు వినియోగించుకోవాలని సర్పంచ్ గ్రామస్థులకు తెలిజేసారు. ఈ సందర్భంగా ఒంటరిగా ఉంటున్న ఒక వృద్ధురాలిని సర్పంచ్ సతీష్ రావు స్వయంగా వీల్ ఛైర్ సహాయంతో తుఫాన్ పునర వాస కేంద్రానికి తరలించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, పంచాయతీ,సచివాలయం, రెవిన్యూ ఆరోగ్య సిబ్బంది,కూటమి నాయకులు,విద్యా కమిటీ చైర్మన్ జాన మల్లిబాబు,జనసేనా నాయకులు గొల్లపల్లి వీరన్న,ఇంటి నాని టిడిపి నాయకులు గొల్లపల్లి సుబ్బారాయుడు,కర్రి వీరబాబు,సి.ఎచ్ పాండు రంగారావు,రావుల రాజు, ఇంటి వీరబాబు,కోటిపల్లి అర్జున్ చాగంటి వీరబాబు,వార్డు సభ్యులు గొల్ల పళ్ళపద్మరాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ఆరికరేవులలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పర్యటన





తూర్పుగోదావరి జిల్లా(బిక్కవోలు )చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. అక్టోబర్ 28..నిజం చెపుతాం న్యూస్..మొంథా తుఫాన్ నేపథ్యంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేసారు. ఒకపక్క భారీ వర్షం, ఈదురుగాలి ఇబ్బంది పెడుతున్నప్పటికీ ఎమ్మెల్యే నల్లమిల్లి లెక్కచేయకుండా క్షేత్ర స్థాయిలో పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్కవోలు మండలం ఆరికరేవులలో తుఫాన్ దాటికి నేలకొరిగిన వరి పొలాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. జరిగిన పంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న కంట్రోల్ రూమ్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. సచివాలయ పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామంలో పాడుబడిన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబీకులను పునరావాస కేంద్రానికి వెళ్లాలని సూచించారు. తుపాన్ తీవ్రతను ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని, ప్రజలెవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రెడ్డి శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు ఇందల వీరబాబుతో పాటు కూటమి నాయకులు కొర్ల వినాయకరావు,మహిపాల స్వామి నాయుడు, బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...అక్టోబర్ 28..నిజం చెపుతాం న్యూస్.. మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని, అలాగే ప్రజల్లో భయాందోళనలు లేకుండా జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాలకు సూచించారు. తుఫాను సహాయక చర్యల్లో భాగంగా మంత్రి సుభాష్ కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రిగా అధికారులతో మంగళవారం ఉదయం సమీక్షించి తధానంతరం కోనసీమ జిల్లాలో పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ కు పలు సూచనలు చేశారు. వాయుగుండం మంగళవారం రాత్రికి తీవ్ర తుఫానుగా మారనుందని, ఆ సమయంలో ఎక్కడా ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పునరావాస శిబిరాల్లో ఉన్న బాధితులకు నాణ్యమైన భోజనం, మంచినీరు, పాలు, అవసరమైన వారికి మందులు అందించాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. తుఫాను తీరం దాటిపోయే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు మంత్రి సుభాష్ కు వివరించారు. అన్ని శాఖల అధికారులను సమన్వయ పరిచి సహాయక చర్యలు చేస్తున్నామన్నారు. కాట్రేనికోన,ఐ పోలవరం, సఖినేటిపల్లి, మల్కిపురం, ఉప్పలగుప్తం, కొత్తపేట మండలాల్లో సుమారు 7000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించమన్నారు. తీర ప్రాంతాల్లో మెరైన్ పోలీసులతో పాటు సుమారు 150 గ్రామ సచివాలయంలో ఉన్న మహిళా పోలీసులతో గస్తీ నిర్వహించమన్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు తుఫాను పరిస్థితులను అంచనా వేస్తు ప్రజలను అప్రమత్త%శీ% చేస్తున్నామని మంత్రి సుభాష్ కు వివరించారు.

# ఎటువంటి తుఫాను అయినా ఎదుర్కొనే సామర్థ్యం కూటమి ప్రభుత్వానిది




కాకినాడ, అక్టోబర్ 28 (నిజం ప్రతినిధి): అపారమైన పాలనానుభవం, సమర్థత ,దూరదృష్టి గల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఎటువంటి తుఫాను నైనా సమర్థవంతంగా ఎదుర్కొంటుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొ0దా తుఫాను తీవ్రతను ఎదుర్కోవడానికి ముందుగానే అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు ప్రజా ప్రతినిధుల నుంచి కార్యకర్తల వరకు సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారన్నారు. మరోవైపు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించడంతో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, పార్లమెంటు సభ్యులు ఉదయ్ శ్రీనివాస్, స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ, కూటమి నాయకులు జోరుగా పడుతున్న వర్షాన్ని సైతం లెక్కచేయక ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి కనీస వసతులు కల్పనకు విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఎంతటి భారీ తుఫాను అయినా ఎదురయ్యే సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగి ముందు చూపుతో ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా నివారించే శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఉందని అడబాల తెలిపారు.

# మొంథా తుఫాను నేపద్యంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు





**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, అక్టోబర్ 28 (నిజం ప్రతినిధి)మొంథా తుఫాను నేపథ్యంలో మంగళవారం కాకినాడ పట్టణం ఏటిమోగా, దుమ్ములుపేటబీ తాళ్ళరేవు మండలం గాడిమోగ ఇతర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజలను అప్రమత్తం చేస్తున్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు.కాకినాడ పట్టణం ఏటిమోగ, తూర్పుపాక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు.జిల్లా అధికారయంత్రాంగం పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారులతో సహకరించి, ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు.కాకినాడ పట్టణంలో పునరావాసక కేంద్రాలకు తరలించిన ప్రజల కోసం కాకినాడ సూర్యకళామందిరం ప్రక్కన సిద్ధం చేసిన భోజన పదార్థాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులు.పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ పట్టణం దుమ్ములుపేటలోని తుఫాను ప్రభావిత ప్రాంత ప్రజల కోసం పరల్పపేట ఏఎంజీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ప్రజలకు స్వయంగా మధ్యాహ్నం భోజనం వడ్డించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు..

# పునరావాస కేంద్రాల్లోని ప్రజలకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని సకాలంలో అందించాలి






**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్..**

కాకినాడ, అక్టోబర్ 28 (నిజం ప్రతినిధి):మొంథా తుఫాను దృష్ట్యా జిల్లాలో తీర, లోతట్టు ప్రాంతాల్లోని 12,135 మంది ప్రజలను అన్ని వసతులతో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి ఆశ్రయం కల్పించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. మంగళవారం మద్యాహ్నం వరకూ జిల్లాలో చేపట్టిన తుఫాను రక్షణ, సహాయ చర్యలపై జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేస్తూ మొంథా తుఫాను ప్రభావానికి 18 మండలాల్లోని 67 గ్రామాలు, 5 పట్టన ఆవాసాలు లోనౌతున్నాయని, ఈ ప్రాంతాల్లో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా, డివిజన్ కేంద్రాలతోబాటు 21 మండలాల్లో 24 గంటలు పనిచేసే కంట్రోలు రూమ్ లు ఏర్పాటు చేసి తుఫాను పరిస్థితిని, సహాయ పునరావాస కార్యక్రమాలపై నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేసామన్నారు. జిల్లాలో మొత్తం 401 పునరావాస కేంద్రాలను గుర్తించామని, ఇప్పటి వరకూ 76 కేంద్రాలు ప్రారంభించి, తుఫాను తాకిడికి గురికాగల ప్రాంతాలు, పూరి గుడిసెలు, బలహీన గృహాలలో నివశిస్తున్న 12,135 మంది ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, త్రాగునీరు, ఇతర వసతులు కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు త్రాగునీటి సరఫరాకు 24 ట్యాంకర్లు వినియోగిస్తున్నామని, ఆహార సరఫరాకు 191 మందిని, పాల సరఫరాకు ఒక సంస్థను గుర్తించి సంసిద్ధంగా ఉంచామని, ఇప్పటి వరకూ 21,513 ఆహార పొట్లాలు, 1313 వాటర్ కాన్లు పంపిణీ చేసామని తెలిపారు. ముందు జాగ్రత్తగా 95 మంది గర్భిణులను, 1400 మంది బాలింతలను 52 ఆసుపత్రులకు, సురక్షిత ప్రాంతాలకు తరలించి వైద్య పర్యవేక్షణలో ఉంచామన్నారు. పాఠశాలలన్నికి శెలవులు ప్రకటించామని, హాస్టళ్లలో చదువుతున్న 14,499 మంది విద్యార్థులను సురక్షితంగా ఇంటికి పంపామని తెలిపారు. సముద్ర వేటవలో ఉన్న బోట్లన్నిటినీ తీరానికి రప్పించామని, 4,573 బోట్లు కొట్టుకుపోకుండా ఉప్పుటేరు, క్రీక్ లలో ఉంచుకోవాలని మత్స్యకారులకు సూచించామని తెలియజేసారు. ప్రజా రక్షణకు అన్ని శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టామని, ప్రజలు ఎటు వంటి ఆందోళనలకు లోను కాకుండా ఈ రక్షణ, సహాయ కార్యక్రమాలకు సహకరించాలని, తుఫాను సమయంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూమ్ లకు వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు. సురక్షిత ప్రదేశాలలో ఉండి, తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, పెనుగాలులలోను, తుపాను తీరం దాటే సమయంలోను చెట్లు, స్థంబాల వద్ద, ఆరుబయట సంచరించ వద్దని ఆయన కోరారు.

# శివలింగ మాక్స్ సొసైటీ నీ రద్దు చేయాలని ఎం ఆర్ ఓ కు వినతి

నాగారం అక్టోబర్ 28. నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో నీ శివలింగ మాక్స్ సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రం ను రద్దు చేయాలని కోరుతు డి.కొత్తపల్లి రైతులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కిషోర్ శర్మ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ గతం లో ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వహించినపుడు అనేక మంది రైతులను మోసం చేసి అవకతవకలకు పాల్పడినారు ఆరోపించారు.సొసైటీ నీ రద్దు చేయకపోతే ధర్నా రాస్తారోకో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు యానాల సుధాకర్ రెడ్డి తొక్కని సోమేశ్వర్ రెడ్డి నరసింహ రెడ్డి సంపేట కృష్ణమూర్తి దేవరకొండ వెంకన్న దేవరకొండ యాదగిరి నాతి ఉప్పలయ్య కాసం వీరయ్య వేర్పుల గట్టయ్య జీవో వీరాచారి కొండా నాగరాజు కూతటి



పెదలింగయ్య కదారి సైదులు కూతాటి లింగయ్య పెరుమాల జానీ తుక్కాను లింగారెడ్డి గైగుళ్ళ సోమయ్య ఉపసర్పంచి పెరుమాల రవి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అలయంలో అన్నప్రసాద విసరణ

**- నాగండ్ల శ్రీధర్, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో**



నేరేడుచర్ల, అక్టోబర్ 28/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణం లో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అలయంలో మంగళవారం అన్న ప్రసాద విసరణ చేసినవారు నాగండ్ల శ్రీధర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద విసరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి అలయ చైర్మన్ కొణతంకృష్ణారెడ్డి,, గురు స్వామిలుపూనాన్న పల్లి శ్రీనివాస్, చిట్యాలశ్రీను ,గురుస్వామి,దొంతిరెడ్డివెంకటరమణారెడ్డి,అయ్యప్పస్వాములుమన్నేం దుర్గారావు,యారవసురేష్,పూగుంజసురేష్,మహేష్,తిరుపతిరావు,మచ్చ శ్రీను, హరి ప్రసాద్ , అయ్యప్ప స్వాములు పట్టణ ప్రముఖులు కొణతం చిన్న వెంకటరెడ్డి, సురేష్ రెడ్డి మల్లేశ్వరరావు, మోహన్ రావు, తదితర అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు

# లారీ కిందపడి జీవాల మృతి

**- లబోదిబో అంటున్న బాధితులు**

పాలకీడు అక్టోబర్ 28 నిజం చెబుతా%శీ% న్యూస్ మండలంలోని గుడుగుంట్ల పాలెం వద్ద రోడ్డు ప్రమాదం, తెల్లవారుజామున 4 గంటలకు మూగజీవాల మీదికి దూసుకెళ్లిన లారీ, 8 జీవాలు మృత్యువాత, నష్ట పరిహారం కావాలంటున్న



బాధితులు. స్పందించని లారీ యజమాని, అందుబాటులోనే ఉన్న డ్రైవర్, మహారాష్ట్రకి చెందిన వాహనం, తమ లారీ యజమాని ఫోన్ అందుబాటులోకి రావట్లేదు అంటున్న డ్రైవర్. ఘటనా స్థలానికి పోలీసులు రావాలంటున్న స్థానికులు

# మట్టిలో మాణిక్యం క్రీడలో నైపుణ్యం

**సలిగంటి విమల**



హుజూర్నగర్ మండలం అక్టోబర్ 28 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి విద్యలో రాణిస్తూ విద్యుత్ తో పాటు క్రీడల్లో కూడా నైపుణ్యం సంపాదించి మొన్న జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ సెలక్షన్ అండర్ 17 లో హుజూర్నగర్ క్యాంపు స్కూల్లో నిర్వహించడం జరిగినది ఈ క్రీడల్లో మంచి నైపుణ సాధించి సలిగంటి విమల స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయింది త్వరలో జరగబోయే ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో స్టేట్ లెవెల్ కబడీకి సలిగంటి విమల సెలెక్ట్ అయింది సలగంటి రవి అశ్విని కి ఇద్దరు ఆడపిల్లలు పెద్దమ్మాయి విమల భువనగిరి యాదాద్రి డిస్ట్రిక్ట్ లో గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతూ క్రీడల్లో రాణిస్తూ స్టేట్ లెవల్ కు ఎంపిక చేయడం జరిగినది వారి కూలి పనికి పోతూ తల్లిదండ్రులు ఇద్దరు నిరక్షరాస్యులు ఆయనే కానీ కుమార్తెలు ఇద్దరిని మంచిగా చదివించుకుంటున్నారు స్టేట్ లెవెల్ ఎంపికైన సందర్భంగా గ్రామ ప్రజలు వారికి అభినందనలు తెలిపినారు

# వేదమంత్రాలతో శ్రీరామ యజ్ఞ మహోత్సవం





నేరేడుచర్ల,అక్టోబర్ 28 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల లోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శ్రీరామ యజ్ఞం మూడవరోజు మంగళవారం వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఆలయ క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి, శ్రీ రామదండానికి పంచామృతాలతో అభిషేకం చేసి కదిలీఫలాలతొ అలంకరణ చేశారు, అనంతరం ఆలయంలోని ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకిపై గొడుగు నీడన ఆలయం చుట్టూ జైశ్రీరామ్ నినాదాలతో ప్రదక్షిణలు చేశారు, ఆలయ ఆవరణలోని మంటపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో శ్రీరామ యజ్ఞాన్ని నిర్వహించారు, ఆలయంలోని దేవతామూర్తులను తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి పోలి ఉండే విధంగా అలంకరించడంతో భక్తులు తన్మయంతో దర్శించుకున్నారు, అరటి పండ్లతో అలంకరించిన ఆంజనేయస్వామిని భక్తులు జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ దర్శించుకున్నారు, ఆలయంలోని దేవతామూర్తుల విశేష అలంకరణలతో, శ్రీరామ యజ్ఞం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయం మొత్తం ఆధ్యాత్మికతసంతరించుకుంది ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతంసత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ రామచందర్ రావు, రాచకొండ నాగ మాధవరావు, రాచకొండ నరేష్, పులిజాల వెంకటరమణారావు, రాచకొండ రామ మోహన్ రావు, ఉప్పల కృపాకర్, గోల సుధాకర్, కొణతం చిన్న వెంకటరెడ్డి, బచ్చులకూరి ప్రకాష్ , కట్ట రామారావు,చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, కొనటం చిన్న లచ్చిరెడ్డి, కే సూరిబాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, కిషోర్, నిమ్మగడ్డ సుబ్బారావు, వెంకట్ రెడ్డి, భరత్, పవన్, స్థానిక ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# విత్తనాల లైసెన్స్ డీలర్ వద్దనే రైతులు వరి విత్తనాలు కొనుగోలు చేయాలి.

**- వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి రవి.**

నేరేడుచర్ల, అక్టోబర్ 28/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల మండలంలో జయలక్ష్మి ఫర్టిలైజర్ షాపును హుజూర్నగర్ డివిజన్ – సహాయ వ్యవసాయం సంచాలకులు రవి మండల వ్యవసాయ అధికారి డా. షేక్ జావేద్ తనిఖీ చేయడం జరిగినది. విత్తనాల స్టాక్ రిజిస్టర్ వాటి యొక్క సోర్స్ సర్టిఫికేటు, ఫిజికల్ స్టాక్ నీ వెరిఫై చేయడం జరిగినది. విత్తన చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలని తగు సూచనలను చేయడం జరిగినది. ఈ సందర్భంగా రైతులకు ఈ క్రింది విధంగా సూచనలు ఇవ్వడం జరిగినది.

1. రైతులందరూ కూడా తప్పకుండా సీడ్ లైసెన్సు కలిగిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలని కొనుగోలు చేయాలి 2. కొనుగోలు చేసేటప్పుడు ఏ కంపెనీ విత్తనాలని కొనుగోలు చేస్తున్నారో సరిచూసుకొని వాటి యొక్క పూర్తి వివరాలతో బిల్లుతో కొనుక్కోవాలి, మరియు బిల్లును తీసుకొని వెళ్ళాలి 3. విత్తనాలు తీసుకెళ్లిన రైతులు ముందుగా మండే కట్టుకొని చూసుకున్న తర్వాత మాత్రమే నారు పోసుకోవాలి , మొలక శాతం లో ఏమైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే సంబంధిత డీలరు లేదా అధికారులు ని సంప్రదించాలి. 4. లూజుగా/విడిగా ఎవరి వద్ద కూడా విత్తనాలు కొనుగోలు చేయరాదు.



5. రైతు వారిగా ఎవరైనా విత్తనాలు అమ్మదలుచుకుంటే ముందుగా సాగు పూర్తి వివరాలతో జిల్లా వ్యవసాయ అధికారి గారికి దరఖాస్తు పెట్టుకుంటే, సంబంధిత అధికారులు పరిశీలించిన తర్వాత జిల్లా వ్యవసాయ అధికారి నుంచి అమ్ముకోవడానికి అనుమతి పత్రాన్ని తీసుకోవాలి. అలా తీసుకోకుండా విడిగా ఎవరైనా విత్తనాలు విక్రయించినట్లయితే అట్టి వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది 6. లైసెన్స్ లేకుండా విత్తనాలు ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే అట్టి వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగినది,

# రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శ

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

ఇచ్చోడ అక్టోబర్ 28,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో నేరడిగొండ మండలానికి చెందిన లింగు పటేల్ కుమారుడు చికిత్స పొందుతున్న విషయం



తెలుసుకున్న ఆడే గజేందర్ ఈ రోజు ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్యక్షేమాలు అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ గారికి తెలిపారు ఆయన వెంట బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, నాయకులు యండి సద్దాం, మురళి గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై సమావేశం

లోకేశ్వరం, అక్టోబర్ 28 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన అంగడి రామకృష్ణ ఎం పి ఓ సొలేమాన్ రాజ్ తో కలిసి మంగళవారం మండల అధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులపై సమావేశం నిర్వహించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మండల కేంద్రానికి ఏమైనా కొత్త పనులు అవసరం ఉందో అని అధికారులతో చర్చించారు.ఇందిరమ్మ ఇళ్ళను తొందరగా పూర్తి చేసి ఇందిరమ్మ పథకం ద్వారా వచ్చే డబ్బులను పొందాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల అధికారులు పాల్గొన్నారు.



# వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం






### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కళాశాల ప్రధాన భవనం, రోడ్డు నిర్మాణం, బాలక, బాలికల వసతి గృహాలు, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వసతి గృహాలు, అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి, అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### విజిలెన్స్ అవగాహన వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27 వ తేదీ నుంచి, నవంబర్ రెండవ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా విజిలెన్స్ ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ రవీందర్ సంతోషం, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పత్తి పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభం



### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం) జిల్లాలో పత్తి పంట కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిసిఐ (%జజ×%) సంస్థ సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి పత్తి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకానికి సంబంధించిన స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఏఈవోలు రైతులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం గురించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు తేమ శాతం కారణంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్స్ ఓం బూట్లే, ఈరన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్వ గ్రామంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం) మంగళవారం నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో నిర్మల్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు దిలావర్పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాంలో నిర్మల్ సీఐ ఎం కృష్ణ దిలావర్ పూర్ ఎస్సై పి రవీందర్ నిర్మల్ రూరల్ ఎస్సై లింబాద్రి మరియు సారంగపూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు నిర్మల్ సర్కిల్ స్టాఫ్ అందరు పాల్గొనడం జరిగినది. అందులో భాగంగా సరైన పత్రాలు లేని 92 టూ వీలర్స్ రెండు ఆటోలు సీజ్ చేసి వారి పత్రాలు చెక్ చేయడం జరిగినది మరియు గ్రామ ప్రజలకు నిర్మల రూరల్ సిఐ రోడ్ సేఫ్టీ మరియు సైబర్ అవేర్నెస్ మరియు గంజాయి మీద అవగాహన కల్పించారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి అండగా నిలవాలి
### - కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదవారికి అండగా ఉండే పార్టీ సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకుతిన్నారు




ఇచ్చోడ అక్టోబర్ 28,(నిజం చెపుతాం) :హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా బోర్ బండ కాలనీలో మంత్రి సీతక్కతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తు పై ఓటు వేసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి అండగా నిలవాలని స్థానిక ప్రజలను విజ్ఞప్తి చేశారు. అనంతరం యూసుఫ్ గూడా లో అభ్యర్థి నవీన్ యాదవ్, శక్తి అభియాన్, ఇందిరా ఫెలోషిప్ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదవారికి అండగా ఉండే పార్టీ అని అన్నారు. సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకుతిన్నారు. బీఆర్ఎస్ దోపిడి భరించలేక ప్రజలు.. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ హవా పెద్ద ఎత్తున కనిపిస్తుంది. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవబోతున్నారు. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ ను జూబ్లిహిల్స్ ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కచ్చితంగా యువకుడు అయినా మా అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఇక్కడి ప్రజలు గెలిపిస్తారనీ సుగుణక్క వ్యాఖ్యానించారు. ఈ ప్రచారంలో ఇంద్ర ఫెలోషిప్ కోఆర్డినేటర్ ప్రియాంక, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటపై క్షేత్ర పదర్శన



నేరడిగొండ అక్టోబర్ 28,(నిజం న్యూస్, ప్రతినిధి): సిరికొండ మండలంలోని పోన్న గ్రామంలో రైతు శ్రావణ్ పాటిల్ వ్యవసాయ క్షేత్రంలో రాశి సిడ్స్ ఎరియా మేనజర్ ప్రమోద్ కుమార్ రైతులతో మాట్లాడుతూ రాశి అమెజ్, 659అనే రకలు రసం పిల్చె పురుగులను బెడద తక్కువగా ఉండి, బరువైన పెద్ద సైజు కాయలు ఉండి అధిక దిగుబడులు ఇస్తుందని ఈ సంవత్సరం అధిక వర్షాలు ఉన్నాప్పుడు వాతావరణ పరిస్థితులను తట్టు కొని అధిక కాయలు ఉన్నాయని, ప్రత్తిలో వచ్చే గులాబీ రంగు పురుగు, అమర పురుగు, తెల్లదోమ, సూక్ష్మ పోషకల గూరించి వివిధ గ్రామాల నుండి వచ్చిన 286 మంది రైతులకు అవాగహన కల్పించారు. ఇందులో రైతులు, డీలర్స్ రాశి ప్రతినిదులు, నవీన్ చారి, గజానంద్, రాకేష్ ,పాల్గోన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య



నేరడిగొండ అక్టోబర్ 28(నిజం న్యూస్, ప్రతినిధి): నేరడిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో రిజిస్టర్లను పరిశీలించారు. గ్రంథాలయానికి రోజు ఎంత మంది వస్తున్నారని, బుక్స్ అందుబాటులో ఉన్నాయా లేదా అని గ్రంథాలయ సిబ్బందిని వకాబు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులు స్టడీ కోచింగ్ కు ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, ఇక్కడే చదువుకునే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అనంతరం ఆయనకు గ్రంథాలయ సిబ్బంది, నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, అనుపట్ల సంజీవ్, గట్టు అశోక్, రమేష్, యువ నాయకులు యండి సద్దాం, లైబ్రరీయన్ శ్రీకాంత్, మరియు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య



లోకేశ్వరం, అక్టోబర్ 28 (నిజం చెపుతాం ) చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన లోకేశ్వరం మండలం మొహాల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దండే గంగన్న (53) చేసిన అప్పులు తీర్చలేక మంగళవారం ఇంటి ముందు ఉన్న వేప చెట్టుకు ఊరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లోకేశ్వరం ఎస్సై అశోక్ తెలిపారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ స్కిల్స్ శిక్షణా కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 నిజం చెబుతాం ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించగా హైదరాబాదులోని లక్స్ ఫౌండేషన్ బరక్లేస్ లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం సంస్థలు సహకరించాయిఈ శిక్షణలో బిఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమాన్ని కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి తిరుపతయ్య పర్యవేక్షించారు లక్ష్య ఫౌండేషన్ ప్రతినిధి మధురమా విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, రెజ్యూమే ప్రిపరేషన్, ఇంటర్వ్యూ మెలకువలు గోల్ సెట్టింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హాజరయి శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రసాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విశ్వనాథ్ కుమార్ డాక్టర్ సత్యనారాయణ డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ గీత డాక్టర్ యమునా డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ విజయకుమార్ డాక్టర్ సాగర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 నిజం చెబుతాం జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రెహమత్ నగర్ డివిజన్లోని మాణికేశ్వర్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డిప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల ఆశయాలు ఆంక్షలును నెరవేర్చగల శక్తి ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో రెహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి యన్ రెడ్డి చిల్కా మధుసూదన్ రెడ్డి లింగోజి గూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం ఎలక్ట్రికల్ విభాగం పర్యటన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 నిజం చెపుతా%శీ% పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఐఐసిటి కాలనీ వెంకటరమణ కాలనీ ప్రాంతాలలో పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో ఎలక్ట్రికల్ అధికారులు డీఈ లింగమయ్య ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు ఎస్.ఎల్.ఐ. లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు. వారితో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కూడా హాజరయ్యారు ఈ సందర్భంగా కాలనీ వాసులు లో వోల్టేజ్ సమస్యలను వివరించగా, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు కాలనీల్లో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని తక్షణ చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు,వెంటనే డీఈ లింగమయ్య స్పందిస్తూ త్వరలోనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లకు బడ్జెట్ పెట్టి రెండు నెలలలోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అలాగే వినియోగదారులు అందరు సకాలంలో బకాయిలు చెల్లించి అధికారులకు సహకరించాలని అన్నారుఈ కార్యక్రమం లో లైన్ మెన్లు, ఏఎల్ఎం లు, జెఎల్ఎంలు, యాసారం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 నిజం చెబుతాం రాచకొండ కమీషనర్ ఆదేశాల ప్రకారం మంగళవారం ఉప్పల్ లోని ఆరోరా పీజీ కాలేజీ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ రామంతాపూర్ విద్యార్థుల తో కలిసి మల్కాజ్గిరి డివిజన్ ఏసీపీ ఎస్ చక్రపాణి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్స్ సిబ్బంది కలిసి ఆరోరా కాలేజీ నుండిగవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ వరకు ఫుట్ ర్యాలీ నిర్వహించి పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ నందు సమావేశం ఏర్పాటు చేసి పోలీస్ లు దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సేవలో అమరులైన పోలీసులను సంస్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు వారి జీవితంలో ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడటం కోసం వారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమం కు మల్కాజ్గిరి ఏసీపీ ఎస్ చక్రపాణి ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. భాస్కర్ మేడిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ గోవిందా రెడ్డి మౌలాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు ఉప్పల్ డి ఐ వై రామలింగారెడ్డి ఎస్ ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.**




నారాయణపేట జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 28 ( నిజం చెపుతాం)నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ విషయంలో సీరియస్ గా ఉందని, నార్కోటిక్స్ డ్రగ్స్ సరఫరాను నియంత్రించడానికి, డ్రగ్స్ మూలాన్ని తగ్గించడానికి డ్రగ్స్పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు.యాంటి డ్రగ్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి కేసుల వివరాలను వెల్లడించారు. పోలీసు శాఖ తరపున జూనియర్, డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీ.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్తాయి గోవిజ్ఞానపరీక్షల్లో రెండవ బహుమతి అందుకున్న ఎనగుంద సాయి నిఖిత్ రెడ్డి




సంగారెడ్డి అక్టోబర్ 28 నిజం చెబుతాం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండలం మారుమూల ప్రాంతమైన పొట్టి పల్లి గ్రామానికి చెందిన ఏనుగుంద శ్రీనివాస్ రెడ్డి వినూత గారి కుమారుడు సాయి నికిత్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గోవిజ్ఞాన పరీక్షలో భాగంగా మండల జిల్లా రాష్ట్రస్థాయి విజ్ఞాన పరీక్షల్లో పాల్గొని 4 12000 వెల మంది విద్యార్థులలో రాష్ట్ర స్థాయి నందు రెండవ స్థాయి సాధించాడు అందుకు గాను భాగ్యనగర్ లోని గోల్కొండ బాగ్ కేశవ మెమోరియల్ కాలేజీ వారి ఆధ్వర్యంలో రాష్టియ స్వయం సేవక్ సంగ్ విభాగ్ వారు గెలుపొందిన సాయి నికిత్ రెడ్డికి కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు కిషన్ రెడ్డి డి సంజయ్ చేతుల మీదుగా 50వేల రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం అందజేశారు ఈ సందర్భంగా చిన్న వయసులోనే అవార్డు అందుకున్నందుకు కుటుంబ సభ్యులు స్నేహితులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పద్మావతి నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్28 నిజం చెపుతాం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన జె.పద్మావతి ని తెలంగాణా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన జె.పద్మావతి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని, బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన పద్మావతి కి సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# మధ్యాహ్న భోజనం వంట పాత్రలు పంపిణీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28( నిజం చెపుతాం) మంగళవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మధ్యాహ్న భోజనం కి సంబంధించిన వంట పాత్రలను వంట కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి వంట పాత్రలను శుభ్రంగా కడిగి విద్యార్థులకు ఆహారంను కూరగాయలను వంట చేయాలని ప్రతిరోజు మెన్ ప్రకారము ఆహారము వండాలి మరియు ప్రతిరోజు కూరగాయలు బియ్యాన్ని శుభ్రంగా కడగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ శిరీష మరియు వంట కార్మికులు కృష్ణవేణి ఇందిరమ్మ వెంకటమ్మ మేఘన పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ పై విషం కక్కే అగ్ర కులాల నాయకులకు బుద్దిచెప్పుతాం




**- మేకపోతుల నరేందర్ గౌడ్ అధ్యక్షులు**
**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం,**

సోమాజిగూడ, అక్టోబర్ 28(నిజం చెప్తాం): జూబ్లీహిల్స్ ఎంఎల్ఏ అభ్యర్థి బీసీల బిడ్డ నవీన్ యాదవ్ పై పార్టీలకు అతీతంగా అగ్రకులాల ఏకమై నవీన్ యాదవ్ పై విషం కక్కుతున్నారు బీసీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ ఓడ గొట్టటానికి అగ్ర కులలన్ని ఒక్కటై యాదవ్ బిడ్డ పై విషం చిమ్ముతున్నారు, రౌడీ షీటర్ అంటున్నారు, నవీన్ యాదవ్ రౌడీ అయితే కేసిఆర్ పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి, కేటీఆర్ పై డ్రాగ్ మాఫియా ఆరోపణలు లెవా, కల్వకుంట్ల కవిత పై లిక్కర్ మాఫియా కేసు లేదా ఆమె జైలుకు వెళ్ళ లేదా, బీజేపీ కిషన్ రెడ్డి పై ఆర్థిక పరమైన ఆరోపణలు లెవా , నవీన్ యాదవ్ గెలుపు పక్క వందకు వంద శాతం అని సర్వే రిపోర్టులు వచ్చినంక ఈ అగ్రకులకు నిద్ర పట్టట్లేదు, అందుకే నవీన్ యాదవ్ ను ఎలాగైనా ఓడగొట్టాలని కుట్రలు పన్నుతున్నారు ,బిఆర్ ఎస్ నాయకులు నవీన్ యాదవ్ ను విమర్శిస్తున్నారు, జూబ్లీహిల్స్ ఎం ఎల్ ఏ గా పని చేసిన మాగంటి గోపీనాథ్ పై అనేక ఆరోపణలు వచ్చాయి, మాగంటి గోపీనాథ్ ఆర్థిక దోపిడీ పై అనేక మార్లు చర్చ జరిగింది, ప్రస్తుత బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునితపై మాగంటి గోపీనాథ్ మొదటి భార్య ఆమె కొడుకు ప్రద్యుమ్న చౌదరి , ప్రస్తుత అభ్యర్థి సునీతకు పెళ్లి కాలేదని వారు లివింగ్ రిలేషన్ ఉన్నారని మీడియాలో పెద్దఎత్తున చర్చ జరిగింది, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అందరికి అందుబాటులో ఉండే బీసీ నాయకుడు కావడం వలన ఆయన పై మాజీ ఎం ఎల్ ఏ అయిన మాగంటి గోపీనాథ్ కుట్రలు చేసి నవీన్ యాదవ్ పై అక్రమ కేసులు బనాయించి రౌడీ షీట్ పెట్టించారు, బీసీలబిడ్డ నవీన్ యాదవ్ పై విష ప్రచారం చెయ్యడం హినమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, గిరగాని భిక్షపతి, కడబోయిన మల్లేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి, ఎర్రం సంజీవ రాష్ట్ర కార్యదర్శి, దొంగ్లి శ్రీనివాస్ రాష్ట్ర కార్య దర్శి, పులియ సరితా అంబాదాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జ్యోతి గౌడ్ మహిళ కార్యదర్శి, సంతోషి మాత బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కలల్ నర్సింలు గౌడ్ బీసీ సంక్షేమ సంఘ%శీ% రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సర్వమతాల సమ్మిళితం అదే మన భారత దేశం





**- ఒకరినొకరు గౌరవించుకుందాం..**
**- భిన్నత్వంలో ఏకత్వం చాటుదాం.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 ( నిజం చెపుతాం)నారాయణపేట మండలం కొల్లంపల్లి దర్గాలో సోమవారం అశ్రాఫియా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ప్రతియేటా మాదిరిగా ఈసారి కూడా సర్వధర్మ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. ఈ సర్వధర్మ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే.అరుణను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ దర్గాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి డీకే అరుణ మాట్లాడుతూ సకల మతాల సమ్మేళమే భారతదేశం అని అన్నారు. అన్ని మతాల ఆచారాలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉ ందన్నారు. కొందరు స్వార్థం కొసం గొడవలు సృష్టిస్తున్నారు. అలాంటి వాటిని మనమంతా ఐక్యంగా ఎదుర్కొవాలని తెలిపారు ఇంత గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేసిన అశ్రాఫియా ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులను ఆమె అభినందించారు.చెడును విడిచి సన్మార్గంలో నడవాలన్నదే సకల మతాల సారం అని తెలిపారు. ఈ సర్వధర్మ సమ్మేళనంలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదని, అన్ని మతాలు కలుపుగోలుగా ఉండాలనీ, ముఖ్యంగా హిందూ ముస్లిం భాయి భాయిగా కలిసున్నప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు.దేశ ధర్మ పరిక్షణ బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మతాల పెద్దలు, అధ్యాత్మిక వేత్తలు, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రతన్ పాండు రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తకి చాంద్, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి







సోమాజిగూడ, అక్టోబర్ 28(నిజం చెప్తాం): తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకు విద్యా ఉ ద్యోగ మరియు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధించడమే లక్ష్యంగా బీసీ సంక్షేమ సమితి నూతన సంఘము లోగోను ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ ఆవిష్కరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లెషన్లో ముదిరాజులకు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా ముదిరాజులను %దీజూ% లో కలపాలి, ముదిరాజ్ కార్పొరేషన్ కి 1000 కోట్ల నిధులు కేటాయించాలి, నామినేట్ పదవుల్లో ముదిరాజులకు ఐదు కేటాయించాలి, కాంగ్రెస్ పార్టీ డిసిసి పదవుల్లో ఏడు జిల్లాలకు ముదిరాజులకు కేటాయించాలి, కాంగ్రెస్ పార్టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ బిడ్డకు కేటాయించాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన నవీన్ యాదవ్ కి మద్దతు తెలుపారు. ఈ కార్యక్రమంలో కేశబోయిన శేఖర్ జనరల్ సెక్రెటరీ, చెన్న రాములు, బూరం గణేష్ యాదవ్, జోగని రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు అందజేత




మాడ్గుల అక్టోబర్ 28 (నిజం చెపుతాం):మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి,పకీర్ తాండ గ్రామాలలో 4వ,తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 5వ తరగతిలో గురుకులంలో ప్రవేశానికి ఎంట్రన్స్ పోటీ పరీక్షల పుస్తకాలను ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రధాన సలహాదారుడు శ్రీధర్ గోవిందు సహకారంతో ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ పుస్తకాలను ఉపయోగించుకొని అందరూ ఉ త్తీర్ణులై గురుకులల్లో సీట్లు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగా ఉ పాధ్యాయులు గణేష్ , శ్రీనివాస్, పకీర్ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,జయ ఉ పాధ్యాయులు పాండురంగారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక బకాసురులను తాహసిల్దార్ ముందు బైండోవర్

**- సీఐ వేణుగోపాల్ రావు...**



మాడ్గుల అక్క 28(నిజం చెపుతాం): మండల కేంద్రంతో పాటు పరిధిలోని గ్రామాలలోని వాగుల నుండి గాని కృత్రిమంగా ఫిల్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తయారుచేసి తరలిస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తామని సీఐ వేణుగోపాలరావు హెచ్చరించారు. అందుగుల,ఇర్విన్ గ్రామాలకు చెందిన 24 మంది అక్రమ ఇసుక బకాసురులను గత కొన్ని రోజుల నుండి గుర్తించి తాహసిల్దార్ వినయ్ సాగర్ ముందు మంగళవారం బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.అంతకుముందు పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఇసుక బకాసురులకు శాంతి భద్రతలకు భంగం కలిగించద్దని అక్రమ కార్యకలాపాలకు పాల్పడొద్దని చట్టాన్ని గౌరవించాలని వారికి సూచించారు.అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్ గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశం

**-శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**





శేరిలింగంపల్లి,అక్టోబర్ 28 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ లోని హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బి సర్కిల్ 4 ఆఫీస్ లో ఎండి కే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ సమక్షంలో త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ లో డ్రైనేజి సమస్య దాదాపుగా పరిష్కరించామని, కొన్ని కాలనీల్లో, బస్తీల్లో అరకొరగా డ్రైనేజీ సమస్య ఉందని ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. పైపులు పగిలిపోయినా, ఇతర సమస్యలు తలెత్తినా వాటిని సకాలంలో మరమ్మత్తు చేయాలని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను సరిగ్గా డిజైన్ చేయడం, సరైన వాలు మరియు పైపుల వ్యాసం ఉండేలా చూసుకోవాలని సూచించారు. అలాగే డ్రైనేజీ పైప్లైన్ త్రాగునీటి పైప్లైన్ లో కలవకుండా క్రమ పద్ధతిగా వేసినట్లయితే నీటి కాలుష్య సమస్యలు తగ్గుతాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఎం నారాయణ, జిఎం కృష్ణ, జిఎం హరిశంకర్, జిఎం శ్రీనివాస్ రెడ్డి, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీద్ పటేల్, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్ మరియు తదితర డివిజన్ల డిజీఎం లు, మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సింగారం గ్రామంలో పురాతన చింత చెట్టు కూలి ధ్వంసమైన పెంకు ఇల్లు.




పాలేరు, పెరిక సింగారం. అక్టోబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో 80 సంవత్సరాల పురాతన చింత చెట్టు కూలి గడ్డం నరసింహారావు అను వారి పెంకు ఇల్లు పై పడటం వల్ల ఇల్లు పూర్తిగా కూలి పోవడం జరిగింది. వారి ట్రాక్టర్ కూడా ధ్వంసం అయింది. కావున ప్రభుత్వ అధికారులు స్పందించి మాకు తగు న్యాయం చేయవలసిందిగా గడ్డం నరసింహారావు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఇట్టి విషయాన్ని స్థానిక పెద్దలు గ్రామస్తులు పరిశీలించారు.

# ఏఎంసికాలనీ సమస్యలు పరిష్కరించాలి...

**- ప్రజా సంక్షేమ సంఘం డిమాండ్**

భద్రాచలం అక్టోబర్ 28(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్థానిక ఏఎంసీ కాలనీ లో ప్రజా సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని భద్రాచలం పట్టణ అధ్యక్షులు కూసిన కార్తీక్ మాట్లాడుతూ.ఏఎంసీ కాలనీ ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తున్న సైడ్ కాలువలు లేవని,డ్రైనేజీల నిర్మాణం లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, ఏఎంసి కాలనీ ప్రజా ల సమస్యలపై రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవటం బాధాకరం అని అన్నారు. జిల్లా కలెక్టర్, ఏఎంసి కాలనీ లో కాలువా,డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి చేసి ఆదుకోవాలని కోరారు.లేని పక్షంలో ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశం లో శ్యామ్, నరసింహారావు, దేగల రామకృష్ణ ,మురికి శీను, సాగర్ ,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 28 నిజం చెవుతా%శీ%బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే నాకు అత్యంత ఆప్తుడు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ మరణం పట్ల సంతాపం ప్రకటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా హరీష్ రావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు

# సోదరి నివేదిత – భారతదేశ గొప్ప మహిళ




స్వామి వివేకానంద ప్రభావంతో, ఐర్లాండ్‌కు చెందిన యువతి మార్గరెట్ నోబుల్ తన జీవితాన్ని భారతమాత సేవకు అంకితం చేసింది. ప్లేగులు, వరదలు మరియు కరువుల సమయంలో ఆమె అంకితభావంతో ప్రజలకు సేవ చేసింది. అక్టోబర్ 28, 1867న జన్మించిన మార్గరెట్ యొక్క తండ్రి శామ్యూల్ నోబుల్ ఐరిష్ చర్చిలో పాస్టర్.మార్గరెట్ నోబుల్ చిన్నప్పటి నుంచి సామాజిక సేవలో ఆసక్తి కలిగి ఉండేది. ఆమె పేదల మురికివాడలకు వెళ్లి పిల్లలకు నీతి కథలు బోధించేది. ఒకసారి, భారతదేశంలో పనిచేస్తున్న ఒక పాస్టర్ ఆమె ఇంటికి వెళ్లి, బహుశా నువ్వు కూడా ఏదో ఒకరోజు భారతదేశానికి వెళ్లాల్సి ఉంటుందని మార్గరెట్‌తో చెప్పాడు. అప్పటి నుండి, భారతదేశం మార్గరెట్ కలలలో భాగమైంది.మార్గరెట్ తండ్రి 34 సంవత్సరాల చిన్న వయస్సులోనే మరణించాడు. చనిపోతుండగా, అతను తన భార్య మేరీతో, మార్గరెట్ ఎప్పుడైనా భారతదేశానికి వెళ్లాలనుకుంటే, ఆమెను ఆపకూడదని చెప్పాడు. ఆమె భర్త మరణం తరువాత, మేరీ (నివేదిత తల్లి) తన తల్లిదండ్రుల ఇంటికి తిరిగి వచ్చింది, అక్కడ మార్గరెట్ తన విద్యను పూర్తి చేసింది. 17 సంవత్సరాల వయసులో, మార్గరెట్ ఒక పాఠశాలలో పిల్లలకు బోధించడం ప్రారంభించింది. కొంతకాలం తర్వాత, ఆమెకు పెళ్లి నిశ్చితార్థం జరిగిందిబీ కానీ ఆమెకు కాబోయే భర్త పెళ్లికి ముందే అనారోగ్యంతో మరణించాడు. దీని వల్ల మార్గరెట్ కు ప్రపంచం పట్ల ఆసక్తి తగ్గిందిబీ ఆమె ఎప్పుడూ పాఠశాలలో బోధన లోనే మునిగిపోయింది.1895లో ఒక రోజు, మార్గరెట్ స్నేహితురాలు లేడీ ఇసాబెల్లె మార్గెస్సన్ ఆమెను తన ఇంటికి ఆహ్వానించింది. అప్పుడు స్వామి వివేకానంద చికాగో లో జరిగిన సర్వ మత సభలకు వెళ్ళి తిరుగు ప్రయాణం లో లండన్ లో అక్కడే ఉన్నారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంటులో ప్రసంగించిన తర్వాత స్వామీజీ ప్రసిద్ధి చెందారు. ఆయనతో మాట్లాడటం మార్గరెట్ హృదయాన్ని సంతోష పరిచింది. ఆ తర్వాత ఆమె స్వామీజీని చాలాసార్లు కలిసింది. స్వామీజీ భారతదేశ పరిస్థితిని వివరించినప్పుడు, ఆమె ఎదురుచూస్తున్న పిలుపు వచ్చిందని ఆమె అర్థం చేసుకుంది. ఆమె అంగీకరించి జనవరి 28, 1898న కోల్‌కతా చేరుకుంది.ఇక్కడికి వచ్చిన తర్వాత, పేదలు మరియు దుర్బల వర్గాల మధ్య పనిచేయడం అసాధ్యం కాబట్టి, ఆమె మొదట బెంగాలీ నేర్చుకుంది. మార్చి 25, 1898న, వివేకానంద, మార్గరెట్‌కు శివుడిని ఆరాధించే పద్ధతిని నేర్పించారు మరియు ఆమెకు "నివేదిత" అనే పేరు పెట్టారు. దీని తర్వాత, ఆమె స్వామీజీతో కలిసి అనేక ప్రదేశాలకు ప్రయాణించింది. తిరిగి వచ్చిన తర్వాత, ఆమె బాలికల పాఠశాలను ప్రారంభించింది. దీనికి చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. అప్పట్లో బాలికలను పాఠశాలకు పంపడానికి ప్రజలు ఇష్టపడలేదు. నిధుల కొరత కూడా ఉంది, కానీ ఆమె పట్టుదలతో పనిచేసింది.1899లో, కోల్‌కతాలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. నివేదిత స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. ఆమె వీధుల నుండి ఇళ్లలోని మరుగుదొడ్ల వరకు ప్రతిదీ శుభ్రం చేసింది. క్రమంగా, చాలా మంది ఆమెతో చేరారు. ఇది ఐన తర్వాత, ఆమె పాఠశాల కోసం నిధులు సేకరించడానికి విదేశాలకు వెళ్లింది. ఆమె రెండేళ్ల పాటు అక్కడ గడిపిన సమయంలో, ఆమె నిధులు సేకరించడమే కాకుండా, హిందూ మతానికి వ్యతిరేకంగా అక్కడి పాస్టర్ లు వ్యాపింపజేస్తున్న తప్పుడు ప్రచారానికి తగిన సమాధానం కూడా ఇచ్చింది.తిరిగి వచ్చిన తర్వాత, ఆమె స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొంది. భారతదేశ దుస్థితికి విదేశీ బానిసత్వం ఒక కారణమని ఆమె నమ్మింది. ఆమె బెంగాల్ విభజనను తీవ్రంగా వ్యతిరేకించింది మరియు విప్లవాత్మక గీతం "వందేమాతరం"ను తన పాఠశాలకు ప్రార్థన గీతంగా చేసింది. ఆమె అనేక పుస్తకాలు కూడా రాసింది. ఆమె అవిశ్రాంత కృషి కారణంగా, ఆమె అనారోగ్యానికి గురైంది. అక్టోబర్ 13, 1911న డార్జిలింగ్‌లో ఆమె మరణించింది.ఆమె మరణానికి ముందు, ఆమె తన సంపదనంతా బేలూర్ మఠానికి విరాళంగా ఇచ్చింది. ఆమె సమాధిపై ఇలా రాసి ఉంది: "భారతదేశం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన సిస్టర్ నివేదిత ఇక్కడ విశ్రాంతి తీసుకుంటుంది." అని రాసి ఉంది.



సేకరణ ఆనంద అనుదీప్

# అంబర్‌పేట్‌లో సెయింట్ ఫ్రాన్సిస్ సావియర్ చర్చ్ నూతన భవనానికి భూమి పూజ

**- ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు**





అంబర్పేట్:, అక్టోబర్ 28:( నిజం చెపుతాం )అంబర్‌పేట్ డివిజన్‌లోని ఓవైసీ నగర్ ప్రాంతంలో సెయింట్ ఫ్రాన్సిస్ సావియర్ కాథలిక్ చర్చ్ నూతన భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ మరియు అంబర్‌పేట్ కార్పొరేటర్ శ్రీ ఇ. విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ, "భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాత చర్చ్‌ను కూల్చి, నూతన చర్చ్ భవనాన్ని నిర్మించడం అభినందనీయమైన నిర్ణయం. ఇది క్రైస్తవ సమాజానికి ఆధ్యాత్మికంగా, సామాజికంగా మేలు చేస్తుంది" అని పేర్కొన్నారు.అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ కానుకలు అందజేసేది కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం లేదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, జనరల్ సెక్రటరీ రమేష్ బాబు, ఉపాధ్యక్షులు రాజేందర్ కందుల, ట్రెజరర్ సగినాల దాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోను ఇసుకల, సభ్యులు విజయ్, ఏసన్న, యాకూబ్, రాజారావు పాల్గొన్నారు.అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మహేష్ ముదిరాజ్, రాజ్ కుమార్, సంతోష్ చారి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారం..

**- ప్రజాదరణ అద్భుతంగా ఉందని ప్రశంస..**



షాద్ నగర్ అక్టోబర్ 28( నిజం చెపుతాం )బీకాంగ్రెస్ అంటేనే విజయం.. కాంగ్రెస్ ఉంటేనే ప్రజా సంక్షేమం.. ఎవరెల్లి కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ దే ఘనవిజయం.. అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంగళవారం ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూసఫ్ కూడా డివిజన్లోని కృష్ణా నగర్ లో బూత్ నెంబర్ 247, 252లో ఖైరతాబాద్ కార్పొరేటర్ పి. విజయ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను కలుసుకొని ఆప్యాయంగా మాట్లాడారు. మెకానిక్ షాప్ వద్ద కు వెళ్లి వాహనాలు రిపేర్ చేస్తూ సందడి చేశారు. పారిశుధ్య కార్మికులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను అనుసరించారు. కాంగ్రెస్ గెలుపు ఖాయం..జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేయడం గర్వకారణమని అన్నారు. రాజధానిని కూడా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నాటి నుంచి నేటిదాకా చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు..

# భద్రాచలంలో 108 అంబులెన్స్‌లు తనిఖీ నిర్వహించిన హైదరాబాద్ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్...

**- 108 అంబులెన్స్ లో పరికరాలు ఎప్పుడు అప్రమత్తంగా అప్రమత్తంగా ఉంచుకోనీ, రోగుల అవసరాలకు ఉపయోగించాలి...**

**- ఫోన్ మోగిన 30 సెకండ్లకే 108 అంబులెన్స్ కదలాలి, రోగులతో స్నేహభావంతో వ్యవహరించాలి...**

**- హైదరాబాద్ ఆడిటర్ వెంకటేశ్వర్లు సూచనలు...**

భద్రాచలం అక్టోబర్ 28(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో మంగళవారం108 అంబులెన్స్ జీవీకే కంపెనీ క్వాలిటీ డిపార్ట్మెంట్ ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం మరియు పరిసర ప్రాంత అంబులెన్సులు, మరియు వాటిలోని పరికరాల స్థితిగతులను, వాటి పనితనం గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ తనిఖీలు భాగంగా ఆడిటర్ వెంకటేశ్వర్లు భద్రాచలం, బూర్గంపహాడ్, అశ్వాపురం, మణుగూరు, జానంపేట, దుమ్ముగూడెం, చర్ల 108 వాహనాలు మరియు 102 అమ్మ ఒడి వాహనాల స్థితిగతులను వాటిలో ఉండే పరికరాల పరిస్థితులను, అందులో పని చేసే ఉద్యోగస్తులు విధి విధానాల గురించి పూర్తిగా తనిఖీలు నిర్వహించి, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, 108 అంబులెన్స్ సేవలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఏదైనా సమస్యలు వస్తే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆడిటర్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈఎంఈ మనోహరా చారి, మరియు 108, 102 అంబులెన్సుల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎర్రగడ్డలో జోరుగా ఎన్నికల ప్రచారం



**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 28 (నిజం చెపుతాం)మంగళవారం ఎర్రగడ్డ డివిజన్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, విజయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన ఇంటింటి ప్రచారం ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని ప్రభుత్వ పరమైన పథకాలకు సంబంధించి ఎలాంటి లబ్ది పొందలేకపోయామని ఓటర్లు వాపోయారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వపరమైన పథకాలు లబ్ధి ప్రతి ఒక్కరికి అందుతుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ గారికి తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొంటున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై కాంగ్రెస్ జెండానే రెపరెపలాడనుందని ధీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిశోధనలకు ప్రాధాన్యత ఏదీ?

మానవాళి శ్రేయస్సు కోసం చేసిన విశిష్ట సేవలకు అందించే అత్యున్నత గౌరవం నోబెల్. వైద్య విజ్ఞానం, సాహిత్యం, శాంతి, ఆర్థికశాస్త్రం వంటి విభాగాల్లో ప్రతి సంవత్సరం ఈ బహుమతులు అందజేస్తారు. సాంస్కృతిక వారసత్వం, జ్ఞాన సంపద, ఆధ్యాత్మిక లోతులు కలిగిన మన దేశానికి ఈ గౌరవం రావాలని భావిస్తాం. కానీ వాస్తవాన్ని తార్కికంగా పరిశీలిస్తే నిరాశ కలుగుతుంది. స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలకు పైగా గడిచినా భారతదేశానికి లభించిన నోబెల్ బహుమతులను వేళ్ల మీద లెక్కించవచ్చు. రాజకీయ, సామాజిక, విద్యా, పరిశోధనా వ్యవస్థలలో ఉన్న లోపాలు దీని వెనుక ఉన్న కారణాలనిపిస్తుంది. "మన ప్రతిభ తక్కువా? లేక మన వ్యవస్థ ప్రపంచ ప్రమాణాలకు అందుకోవడంలో విఫలమైందా?" అనే ప్రశ్నలు తప్పక మనసులో ఉత్పన్నమవుతాయి. భారత్‌లో పుట్టిన లేదా భారత మూలాలున్న వ్యక్తులు ఇప్పటివరకు సాధించిన నోబెల్ గౌరవాలు ఇలా ఉన్నాయి. 1. రవీంద్రనాథ్ టాగూర్ (1913)– సాహిత్యంలో నోబెల్ అందుకున్నారు. ఆయన రచించిన గీతాంజలి ప్రపంచ సాహితీవేత్తలను మంత్రముగ్ధులను చేసింది. 2. సి.వి. రామన్ (1930) –భౌతిక శాస్త్రంలో కాంతి వ్యాప్తి (రామన్ ఎఫెక్ట్) ఆవిష్కరణకు గౌరవం అందుకున్నారు. 3. మదర్ థెరిసా (1979) %–% శాంతి విభాగంలో, పేదల సేవకు, మానవత్వానికి ప్రతీకగా గుర్తింపు లభించింది. 4. అమర్త్యసేన్ (1998) %–% ఆర్థికశాస్త్రంలో, సామాజిక ఎంపిక సిద్ధాంతానికి నోబెల్ గౌరవం అందుకున్నారు. 5. కైలాష్ సత్యార్థి (2014) %–% బాల కార్మిక వ్యతిరేక ఉద్యమానికి శాంతి బహుమతి లభించింది. 6. హర్ గోవింద్ ఖోరానా (1968) %–% జీవ రసాయన శాస్త్రంలో, జన్యు క్రమాల పరిశోధనకు (అమెరికాలో పనిచేసి) నోబెల్ అందుకున్నారు. 7. సుబ్రమణ్యన్ చంద్రశేఖర్ (1983) %–% భౌతిక శాస్త్రంలో, నక్షత్ర పరిణామంపై పరిశోధనకు (అమెరికా పౌరుడిగా) నోబెల్ వరించింది. 8. వెంకటరామన్ రామకృష్ణన్ (2009) %–% రైబోసోమ్ నిర్మాణంపై పరిశోధనకు (బ్రిటన్ పౌరుడిగా) అందుకున్నారు. 9. అబ్దుల్ రజాక్ గుర్నా (2021) %–% భారత మూలాలున్న టాంజానియా రచయిత, సాహిత్యంలో గౌరవం అందింది. అంటే మొత్తం తొమ్మిది సందర్భాల్లో భారతీయ మూలాలున్న వ్యక్తులు నోబెల్ బహుమతిని అందుకున్నారు. కానీ స్వదేశంలో పనిచేస్తూ గెలుచుకున్న వారు కేవలం ఇద్దరు మాత్రమే. టాగూర్, సి.వి. రామన్. ఇతర దేశాలతో పోలిస్తే మనకు తక్కువ ఎందుకు వస్తున్నాయి? పరిశోధనలకు తగిన ప్రోత్సాహం లేకపోవడం. అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాలు తమ జిడిపి లో 2.5 శాతం నుండి 3 శాతం వరకు పరిశోధనకు ఖర్చు చేస్తాయి. కానీ భారత్‌లో అది కేవలం 0.7 శాతం వరకు మాత్రమే ఉంది. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఉన్నత స్థాయి పరిశోధనల కోసం అవసరమైన వనరులు, ఆధునిక ప్రయోగశాలలు, ఆర్థిక మద్దతు లేవు. ఈ లోటు కారణంగా ప్రతిభావంతులు స్వదేశంలో సాధించలేక విదేశాలకు వెళ్తున్నారు. విద్యా వ్యవస్థలో సృజనాత్మకతకు తక్కువ ప్రాధాన్యం వుంటోంది. మన విద్యార్థులను ప్రశ్నలు అడగడం కాకుండా సమాధానాలు గుర్తుపెట్టుకోవడానికే ప్రోత్సహిస్తారు. "ఎందుకు?" అనే ప్రశ్న అడగడంతో సైన్సు ప్రారంభం అవుతుంది. కానీ మన పాఠశాలలు "ఎలా గుర్తుపెట్టుకోవాలి?" అనే దానికే దృష్టి పెడుతున్నాయి. ఈ విధానం విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను అణచివేస్తుంది. మేథో వలస (బ్రెయిన్ డ్రెయిన్) భారత యువత ప్రపంచంలోని ప్రధాన విశ్వవిద్యాలయాలలో ప్రతిభ చూపుతున్నారు. కానీ వారిలో ఎక్కువ మంది విదేశాల్లోనే స్థిరపడిపోతున్నారు. భారత ప్రభుత్వ పరిశోధనా సంస్థలు వీరిని ఆకర్షించడంలో విఫలమవుతున్నాయి. దీంతో, భారత మేధస్సు ఫలితాలు ఇతర దేశాలకు కేటాయించబడుతున్నాయి. నోబెల్ కమిటీ నిర్ణయాలు పూర్తిగా రాజకీయ రహితమని చెప్పడం కష్టమే. ప్రపంచ రాజకీయ దృక్పథం, పాశ్చాత్య మీడియా అభిప్రాయాలు కూడా బహుమతుల ఎంపికపై ప్రభావం చూపుతాయి. భారతదేశంలో వ్యక్తిగత కృషికి ప్రాధాన్యం తక్కువ. మన పరిశోధనలలో చాలా భాగం ప్రభుత్వ సంస్థల సమిష్టి కృషిగా ఉంటుంది. నోబెల్ బహుమతులు సాధారణంగా వ్యక్తిగత ప్రతిభకు ఇస్తారు. ఈ కారణంగా, భారత పరిశోధకులు వ్యక్తిగత గుర్తింపు పొందే అవకాశాలు తక్కువగా ఉంటాయి. సామాజిక, సాంస్కృతిక కారణాలు, ఉద్యోగ ప్రాధాన్యంతో పరిశోధన వెనుకబడింది. భారత సమాజంలో పరిశోధనను వృత్తిగా చూడడం ఇప్పటికీ అరుదు. తల్లిదండ్రులు ఉద్యోగ భద్రత ఉన్న కోర్సులను మాత్రమే ప్రోత్సహిస్తారు. ఫలితంగా, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు కావాలనే ఆలోచన చిన్న వయసులోనే నశిస్తుంది. పరిశోధన వాతావరణం లోపం కూడా వుంది. మన దేశంలోని విశ్వవిద్యాలయాలు పాత పరికరాలతో, తగిన నిధులు లేకుండా పనిచేస్తున్నాయి. పరిశోధనలో స్వేచ్ఛా వాతావరణం లేకపోవడం, బ్యూరోక్రాటిక్ అడ్డంకులు పరిశోధకులను నిరుత్సాహపరుస్తున్నాయి. నూతన ఆవిష్కరణకు అవసరమైన స్థిరమైన పునాది కూడా వుండడంలేదు. భాషా అవరోధాలూ వున్నాయి. భారత పరిశోధకులు అనేక సందర్భాల్లో స్థానిక భాషల్లో రచనలు చేస్తారు. కానీ అంతర్జాతీయ గుర్తింపు పొందాలంటే ఆ పరిశోధనలు ఇంగ్లీష్‌లో ప్రచురించాలి. ఈ భాషా గోడ కారణంగా భారత పరిశోధనలు అంతర్జాతీయ వేదికలపై తగిన స్థానం పొందలేకపోతున్నాయి. పరిశోధనలో పెట్టుబడి పెడితేనే ప్రతిభ ఫలిస్తుంది (పట్టిక). విజ్ఞానాన్ని దేశాభిమానంగా మార్చుకున్న దేశాలకే ప్రపంచ గౌరవం ఎక్కువగా లభిస్తోంది.

# తుఫాన్‌లలో కూడా అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు

**- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**- మధిరలో విద్యుత్ రంగం ఆధునీకరణకు నాంది**

**- 27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం**

**- మధిర పట్టణంలో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం**



మధిర అక్టోబర్ 28 నిజం చెపుతాం భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూగర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్‌ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బండారు నరసిహారావు. అధికార ప్రతినిది వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు సూరం శెట్టి కిషోర్, అనిల్, రవి, తెలుగుదేశం నాయకులు డా॥రామనాథం ,వివిధ శాఖల అధికారులు, నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీసా గ్రామసభ..కమిటీ మహాజన సభ...?

**- పీసా చట్టానికి వ్యతిరేకంగా జరిగిన.. సభను వ్యతిరేకిస్తున్నా..**

**- గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు.. పాయం**



చర్ల అక్టోబర్ 28 (నిజం చెపుతాం) చర్ల మండలంలోని రాజయ్య నగర్ లో వరప్రసాద్ అధ్యక్షన జరిగిన అత్యవసర సమావేశం జరిగింది సమావేశానికి గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ. సుబ్బంపేట గ్రామ పంచాయతీ బివిఎస్ రామయ్య నగర్ కు సంబంధించిన కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక క్వారీ గ్రామసభ సుబ్బంపేట పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభలో జరిగిన ది కమిటీమహాజనసభ లేక పీసా గ్రామ సభ అన్నది అధికారులు స్పష్టం చేయాలని అన్నారు. అసలు పంచాయతీ నోటీసు బోర్డులో గ్రామ సభకు సంబంధించిన పిసా గ్రామ ఏర్పాటు కు సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్ ను పంచాయతీ నోటీస్ బోర్డ్ లో అంటించకుండానే నిర్వహించారని ఆరోపించారు గతంలో అనేక ఆరోపణలు ప్రస్తుత కమిటీపై ఫిర్యాదులు ఉన్నాయని డిసిఓ కి కమిటీ సభ్యులు పిర్యాదు చేసారని వేరే మండలాల నుంచి వచ్చిన వ్యక్తులను పిసా గ్రామసభలో పాల్గొని చేతులు ఎత్తి మద్దతు తెలియజేసిన సంఘటనలు జరిగాయని ఇది పూర్తిగా పీసా చట్టం ఉల్లంగనే అని దీనిపై ఐటిడిఏ పీవో. పిసా స్పెషల్ ఆఫీసర్ జరుగునటువంటి గ్రామసభ మీద విచారణ చేసి వాస్తవాలు వెలికి తీయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పూణెం వరప్రసాద్, ఎలకం అది నారాయణ, గొంది లీలా ప్రసాద్, కణితి భాను ప్రకాష్, ఇర్ప అంజి, రేగా ఆంధ్ర అయ్య, సపక ఎర్రయ్య, పోడియం బయమ్మ, రేగ తులసమ్మ పొడియం జ్యోతి కోర్స అనిల్ పూనెం జమ్ములు రేగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సుర్దేపల్లిలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



పాలేరు, సుర్దేపల్లి. అక్టోబర్ 28 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో మన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పాలేరు నియోజకవర్గ ప్రజల కొరకు నిరంతరం ఆలోచిస్తూ, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి దేయంగా, రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ముందు వరసలో అభివృద్ధి పథంలో నడిపించాలని, వేల కోట్ల బడ్జెట్ తో, రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపడుతూ ఉన్న మన ప్రియతమ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా సుద్దేపల్లి గ్రామంలో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిడేపల్లి రామారావు ఆధ్వర్యంలో చిన్నపిల్లల నుండి పండు ముసలి అవ్వ తాత వరకు, యువతీ యువకులు భారీ ర్యాలీతో ఊరేగింపు చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన మంత్రి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, పాలేరు నియోజకవర్గ ప్రజల పెద్ద కొడుకుగా ఉండి మన కష్టాలను తీరుస్తూ, నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యల కొరకు నిరంతరం పాటుపడుతున్న మహానీయుడు మన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా మరోసారి పాలేరు నియోజకవర్గం సుద్దేపల్లి గ్రామ ప్రజలు తరుపున మంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యులు, మహిళ సోదరీమణులు, గ్రామ పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా నాయకుడు శీనన్న జన్మదిన వేడుకలు

**- పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించిన అభిమానులు**



భద్రాచలంఅక్టోబర్ 28(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రజాభిమాన నాయకుడు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని భద్రాచలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా భద్రాచలంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోటేష్‌కు ఆనవాయితీగా మారింది. గత కొంతకాలంగా ఆయన పేదలకు భోజనం పెట్టి, మంత్రిపై ఉన్న అభిమానాన్ని వ్యక్తపరుస్తూ ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. మంగళవారంజరిగిన కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోటేష్ సారథ్యంలో వృద్ధాశ్రమంలో ఉన్న వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, ఆర్జీ సోషల్ మీడియా కొత్త శ్రీనివాస్, నిట్ట రాజు, ఎండి జిందా, గాడి విజయ్, భీమవరపు వెంకట్ రెడ్డి, నర్రా రాము, ఎండి నవాబ్, ధనకొండ ప్రసన్న, పూలగిరి నాగేంద్ర, ఆకుల వెంకటరమణ, పూనెం కృష్ణ, చిట్టిమల్ల వికాస్, చర్ల మండల నాయకులు ఇందుల బుచ్చిబాబు, ఇందుల రమేష్, గౌతమ్, శేషు, మల్లీ, శ్రీను పలువురు పాల్గొన్నారు.



## 24 ఏళ్ల తర్వాత టాలీవుడ్‌కు..

'కంగువ'తో భారీ విజయాన్ని అందుకున్నారు కోలీవుడ్ స్టార్ సూర్య. ఆ తర్వాత వచ్చిన 'రెట్రో' మాత్రం ఆయనకు సంతృప్తికర విజయాన్ని అందించలేకపోయింది. ఒక సినిమాతో విజయం, మరో సినిమాతో పరాజయం.. రెండు ఫలితాలు చూసిన సూర్య ఇప్పుడు తన 46వ సినిమా కోసం పనిచేస్తున్నారు. 'సూర్య46' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు సూర్య. అయితే, ఇటీవల తమిళులు తెలుగువారితో, టాలీవుడ్ వారు కోలీవుడ్ వారితో అన్నట్టు రెండు ఇండస్ట్రీల హీరోలు, దర్శకుల కాంబో ట్రెండ్‌గా మారింది.ఈ ట్రెండ్‌లో భాగమే సూర్య అట్లూరి కలయిక. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ 'సూర్య46' తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. 'లక్కీ భాస్కర్' తర్వాత వెంకీ అట్లూరితో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న రెండో చిత్రమిది.ఈ ప్రాజెక్టులో బాలీవుడ్ సీనియర్ బ్యూటీ రవీనా టాండన్ భాగమైంది. ఆదివారం టాండన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. 'బంగారు బుల్లోడు', 'ఆకాశ వీధిలో' వంటి సినిమాల్లో టాలీవుడ్ సీనియర్స్ బాలకృష్ణ, నాగార్జునలతో రొమాన్స్ చేసిన రవీనా టాండన్..ఆ తర్వాత తెలుగు పరిశ్రమలో కనిపించలేదు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా హవా కొనసాగించిన రవీనా మళ్లీ 'కేజీఎఫ్2'తో రీఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు సూర్య అట్లూరి కాంబినేషన్ మూవీతో 24 ఏళ్ల తర్వాత మళ్లీ నేరుగా టాలీవుడ్‌లో మళ్లీ అడుగుపెడుతోంది. ఈ 'సూర్య46'లో రవీనా ఓ శక్తిమంతమైన పాత్రలో అలరించేందుకు సిద్ధం కావటం పట్ల అంతటా ఆసక్తి నెలకొంది.



## తొమ్మిది నెలల పిల్లాడు ఆత్మగా మారితే.. నెపోలియన్ రిటర్న్స్

ఆనంద్ రవి దర్శకత్వంలో ఆచార్య క్రియేషన్స్ బ్యానర్‌పై భోగేంద్ర గుప్త ఓ కొత్త చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆనంద్ రవి, దివి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి 'నెపోలియన్ రిటర్న్స్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్, గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ దర్శకులు వశిష్ట, సాయిరాజేశ్, వంశీ నందిపాటి, అనిల్ విశ్వంత్ అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో హీరో, డైరెక్టర్ ఆనంద్ రవి మాట్లాడుతూ.. "'పేరెంట్స్', 'ప్రతినిధి', 'నెపోలియన్', 'కొరమీను' చిత్రాలు తీశాను. కానీ సరైన విజయం, గుర్తింపు రాలేదు. కానీ 'నెపోలియన్ రిటర్న్స్'తో నాకు సక్సెస్, మంచి గుర్తింపు వస్తుంది.సినిమా అంతా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనింగ్‌గానే ఉంటుంది. తొమ్మిది నెలల పిల్లాడు ఆత్మగా మారే పాయింట్‌తో ఇంతవరకు ఎక్కడా సినిమా రాలేదు" అన్నారు. నటి దివి మాట్లాడుతూ.."'నెపోలియన్' తర్వాత ఆనంద్ రవిని కలిశాను. ఆనంద్ చెప్పిన కథ నాకెంతో నచ్చింది" అని తెలిపింది. చిత్ర నిర్మాత భోగేంద్ర గుప్తా మాట్లాడుతూ.. "ఆనంద్ ఈ కథ కోసం చాలా కష్టపడ్డారు. ఏడాదిన్నరపాటు ప్రీప్రొడక్షన్ కోసమే పనిచేశారుమంచి సబ్జెక్ట్‌తో అందరి ముందుకు రాబోతోన్నాం" అని చెప్పారు. దర్శకుడు వశిష్ట మాట్లాడుతూ.. "నేను ఆనంద్ రవి కోసమే వచ్చాను. ఆయన నీడ పోయిందని 'నెపోలియన్' తీశాడు. ఇప్పుడు 'నెపోలియన్ రిటర్న్స్' అంటూ జంతువుల ఆత్మతోనూ కథ రాసుకోవచ్చని ఇప్పుడు కొత్త ఐడియా ఇచ్చాడు.ఈ సినిమా కథ నాకు ముందు చెప్పాడు. సినిమా అద్భుతంగా ఉండబోతోంది. 'నెపోలియన్ రిటర్న్స్' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొన్నారు.



## ప్రదీప్ హీరో మెటీరియల్ మాత్రమే కాదు..

యువ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్ నటించిన సినిమా 'డ్యూడ్'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయమయ్యారు. మమిత బైజు నటించగా, శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించారు. దీపావళి సందర్భంగా విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తూ ఇటీవలే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ సందర్భంగా మేకర్స్ 'డ్యూడ్ బ్లాక్‌బస్టర్ 100 కోట్ల జర్నీ' పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ఈవెంట్‌లో పాల్గొన్న టాలీవుడ్ నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ.. "సినిమాల విషయానికొస్తే.. తెలుగు తమిళ్ ఒకే స్టేట్. తమిళ్ స్టార్స్ కూడా మా స్టార్స్‌గానే ఫీల్ అవుతాం. కమల్‌హాసన్, రజనీకాంత్, సూర్య, అజిత్, ధనుష్, విజయ్ సేతుపతి.. ఇలా ఎవరొచ్చినా మా సొంత సినిమాలానే ప్రేమిస్తాం. ప్రదీప్ కూడా ఇప్పుడు ఈ ఎలైట్ క్లబ్‌లో జాయిన్ అయ్యారు. మూడుసార్లు ఇండస్ట్రీని షేక్ చేసి వరుసగా మూడు వంద కోట్ల సినిమాలు ఇచ్చారు.ప్రదీప్ కేవలం హీరో మెటీరియల్ కాదు.. యాక్టర్ మెటీరియల్, స్టార్ మెటీరియల్. ప్రదీప్ ఇంకా ఎన్నో విజయవంతమైన సినిమాలు చేయాలని కోరుకుంటున్నా" అన్నారు. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. "డ్యూడ్ సినిమా 100 కోట్లు కలెక్షన్స్‌ను క్రాస్ చేసింది.

## చిరు చిత్రంలో కార్తి

చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర', అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాలు చేస్తు న్నారు. తన తర్వాత ప్రాజెక్టు డైరెక్టర్ బాబీ కొల్లితో చేయబోతున్నట్టు ఇటీవల తన పుట్టిన రోజు సందర్భంగా ప్రకటించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకం పై రూపొందనున్న ఈ సినిమా ప్రస్తుతానికి 'మెగా158' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉంది. 2027 సంక్రాంతి విడుదల చేసేలా ప్రణాళితో ముందుకు వెళ్తున్నా రట మేకర్స్. తమన్ సంగీత సారథ్యం వహిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని డీవోపీగా పనిచేస్తున్నారు.





## ప్రేక్షకుల ప్రేమలో 9 ఏళ్లు!

రష్మిక మందన్న భారతీయ చత్రసీమలో తొమ్మిదేళ్ల జర్నీ పూర్తి చేసుకుంది. ఈ మొత్తం కెరీర్‌లో నాలుగు భాషల్లో 25 సినిమాల్లో నటించింది రష్మిక. ఈ సినిమాల్లో హిట్స్, సూపర్‌హిట్స్, బ్లాక్‌బస్టర్స్‌తోపాటు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసిన సినిమాలెన్నో ఉండటం విశేషం. హీరోయిన్లు ప్రాంతీయంగా పేరు తెచ్చుకోవడం సర్వసాధారణం. కానీ, రష్మిక.. పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలు అందుకుంటూ, తన స్టార్‌డమ్ క్రేజ్ చూపించటంలో తనకు తానే సాటి అనిపించుకుంది.అందం, నటన, ఆకర్షణతో దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ మరో హీరో యిన్‌కు లేనంత క్రేజ్‌ను సొంతం చేసుకుంటోందీ ముద్దుగుమ్మ. రూ.వెయ్యి కోట్ల సినిమాలను అలవోకగా అందుకుంటూ ఇండియన్ సినిమా క్వీన్ గా మారింది. రష్మిక నటించిన పుష్ప, పుష్ప2, యానిమల్, ఛావా, థామా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు నమోదు చేశాయి.

